ప్రజా తపన
prajathapana.com
News that matters



సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద

సంపుటి :01 సంచిక: 185 శుక్రవారం 01 సెప్టెంబర్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-

## సెప్టెంబరు 18 నుంచి 22 వరకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు

**న్యూఢిల్లీ**

కేంద్ర ప్రభుత్వం అమృత కాలంలో అనూహ్య నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు 18 నుంచి 22 వరకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సమావేశాల్లో ఐదు సిట్టింగ్స్ ఉంటాయని తెలిపింది. అమృత కాలంలో సత్ఫలితాలిచ్చే చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు తెలిపింది.కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ గురువారం ఇచ్చిన ట్వీట్‌లో, పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు సెప్టెంబరు 18 నుంచి 22 వరకు జరుగుతాయని తెలిపారు. 17వ లోక్ సభలో 13వ సెషన్, రాజ్య సభ 261వ సెషన్ జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాల్లో ఐదు సిట్టింగ్స్ ఉంటాయన్నారు. అమృత కాలంలో పార్లమెంటులో సత్ఫలితాలిచ్చే చర్చల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. సమావేశాలను ఎందుకు నిర్వహిస్తున్నదీ ప్రభుత్వ వర్గాలు వెల్లడించలేదు. ఈ సమావేశాలు నూతన పార్లమెంటు భవనంలో నిర్వహిస్తారా? అనే అంశంపై



స్పష్టత లేదు. లోక్ సభ, రాజ్య సభ సంయుక్త సమావేశం కూడా కాకపోవచ్చునని తెలుస్తోంది. అమృత కాలం సంబరాలు, 'అభివృద్ధి చెందిన దేశం'గా భారత దేశం ఎదగడం గురించి చర్చ జరుగుతుందని కొందరు చెప్తున్నారు. ఉమ్మడి పౌర స్మృతి బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయా? అని కొందరు ఆలోచిస్తున్నారు.

## జీ20 సమిట్ కు ఏఐ కెమెరాలతో నిఘా

**న్యూఢిల్లీ, ఆగస్టు 31**

దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న జీ 20 సమ్మిట్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. దేశాల అధినేతలు, ప్రతినిధులు వస్తుండడం వల్ల భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే పారామిలిటరీ బలగాలను రంగంలోకి దింపింది. ఢిల్లీ పోలీసులు కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. సెక్యూరిటీని మరింత పటిష్ఠం చేసేందుకు టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) మాడ్యూల్స్‌తో నిఘా పెడుతున్నారు. ఏఐ ఆధారిత కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా జీ 20 సమ్మిట్ వేదిక పరిసరాల్లో చీమ చిటుక్కుమన్నా కనిపెట్టేస్తారు భద్రతా సిబ్బంది. అనుమానాస్పదంగా ఎవరు తిరిగినట్టు కనిపించినా వెంటనే గుర్తిస్తాయి ఈ కెమెరాలు. వీటితో పాటు సాఫ్ట్‌వేర్ అలార్మ్స్ కూడా ఏర్పాటు చేశారు. గోడలు ఎక్కడం, పరిగెత్తడం,




వంగి నడవడం లాంటివి చేస్తే ఈ ఏఐ కెమెరాలు సెక్యూరిటీ సిబ్బందిని అలెర్ట్ చేస్తాయి. ఎన్‌ఎస్జీ కమాండోలతో పాటు ఇండియన్ ఆర్మీ స్నైపర్స్ భారీ బిల్డింగ్‌లపై పహారా కాయనున్నారు. వీరితో పాటు ఇంటర్నేషనల్ ఇంటిలిజెన్స్ ఏజన్సీలకు చెందిన సిబ్బంది కూడా ఢిల్లీకి రానుంది. అమెరికాకి చెందిన సీఐఏ,యూకేకి చెందిన ఎంఐ-6, చైనాకి చెందిన ఎంఎస్ఎస్ ఏజెన్సీలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నాయి. తమ అధినేతలకు, ప్రతినిధులకు భద్రత కల్పించేందుకు తామే సెక్యూరిటీ ప్లాన్ సిద్ధం చేసుకున్నాయి ఈ ఏజెన్సీలు. భారత్‌కి చెందిన నిఘా వర్గాలు వారికి సాయం అందిస్తున్నాయి. ఇక ఈ సదస్సు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా

02

## కీలక సమాచారాల్ని భూమికి అందజేసిన చంద్రయాన్-3




**బంగాలూర్ ఆగష్టు 31**

జాబిల్లిపై కాలు మోపినప్పటి నుంచి తన పరిశోధనల్ని మొదలుపెట్టిన చంద్రయాన్-3 ఇప్పటివరకూ ఎంతో కీలక సమాచారాల్ని భూమికి అందజేసింది. తొలుత అక్కడి ఉష్ణోగ్రత వివరాల్ని భూమికి పంపించింది. అనంతరం మంగళవారం సాయంత్రం రోవర్‌కు ఉన్న 'లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్' (ఎల్ఐబీఎస్) అనే పరికరం చంద్రుడి దక్షిణ ధ్రువంలో సల్ఫర్ ఉన్నట్లు కనుగొంది. అలాగే.. అల్యూమినియం, కాల్షియం, ఐరన్, క్రోమియం, టైటానియం, సిలికాన్, ఆక్సిజన్‌ల ఉనికిని ప్రజ్ఞాన్ రోవర్ కనుగొందని ఇస్రో ప్రకటించింది. ఇక హైడ్రోజన్ కోసం రోవర్ అన్వేషణ కొనసాగుతోందని పేర్కొంది. మరోవైపు.. చంద్రుడిపై బండరాళ్లు, గుంతలు ఉన్న తరుణంలో రోవర్ సురక్షిత మార్గాల్ని కూడా సక్రమంగా ఎంపిక చేసుకుంటోంది. ఆదివారం నాలుగు మీటర్ల వెడల్పు గల బిలాన్ని మూడు మీటర్ల దూరం నుంచే రోవర్ గుర్తించింది. అప్పుడు ఇస్రో శాస్త్రవేత్తలు వెంటనే అప్రమత్తమై, దిశ మార్చుకోవాల్సిందిగా సూచించడంతో అది మార్గం మళ్లించుకోవడం జరిగింది.కాగా.. చంద్రుని ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అడుగుపెట్టినప్పటి నుంచి.. ఇస్రో సంస్థ కీలక సమాచారాల్ని ట్విటర్ (ఛీ ప్లాట్‌ఫామ్)

02

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- సామాన్య భక్తులకు పెద్దపీట
- సిఫారసు లేఖలు స్వీకరించబడవు, ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు
- సెప్టెంబరు 18న ముఖ్యమంత్రి పట్టువస్త్రాల సమర్పణ
- గరుడ సేవ నాడు ద్విచక్ర వాహనాల రాకపోకలు రద్దు
- నడక మార్గాల్లో నిబంధనలు
- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి



02

## ఇవాళ రైతు భరోసా నిధులు విడుదల

**విజయవాడ, ఆగస్టు 31**

కౌలు రైతులకు, దేవాదాయ, అటవీ భూములను సాగు చేస్తున్న సాగుదారులకు వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయడానికి ఏపీ సర్కారు నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే గురువారంనాడు జరగాల్సి ఉన్న నిధుల విడుదల కార్యక్రమం శుక్రవారానికివాయిదా పడింది. 2023-24 సీజన్ కు సంబంధించి తొలి విడత పెట్టుబడి సాయాన్ని గురువారం అందించనున్నట్లు ముందు ప్రకటించారు. ఆంధ్ర ప్రదేశ్

02





## ప్రభుత్వ పాఠశాలలో చదివితే రిజర్వేషన్లు

**చెన్నయ్ ఆగష్టు 31**

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కోటా కల్పిస్తూ స్టాలిన్ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టింది. యూనివర్సిటీల్లో వెటర్నరీ సైన్సెస్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, లా, ఫిషరీస్ లాంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో అన్ని కేటగిరీ లలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులం దరికీ ప్రభుత్వం 7.5 శాతం రిజర్వేషన్ ఇవ్వనుంది. ఈ మేరకు రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో గురువారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో పోటీ పడుతూ సామాజిక-ఆర్థిక అసమానతల కారణంగా వారు కోరుకున్న కోర్సులలో ప్రవేశం పొందలేకపోయారన్నారు. గ్రామాలకు చెందిన వారు, డబ్బుల్లేని వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారని, వారికి మంచి అవకాశాలు ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సిపిఎం సమర భేరి..

**గుత్తి ( ప్రజా తపన )ఆగష్టు 31**

పట్టణంలో గాంధీ కూడలి వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జీపు జాత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు రాష్ట్రంలో జరుగు నిరసన కార్యక్రమాల్లో రైతులు కూలీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈరోజు గుత్తి మండలంలో నందు జీపూ జాత గుంతకల్ నుంచి గుత్తికి చేరుతున్నది కోడుగురు పామిడి ఉరవకొండ మీదుగా పోతుంది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు వి నిర్మల మాట్లాడుతూ

సోదరీ సోదరులారా కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైంది గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పోరేట్లకు బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నది రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసి ఆదాయాలను రాబట్టాలని ఆదేశాలు




జారీ చేస్తున్నది కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే అప్పుకి అనుమతి ఇచ్చేది లేదని బెదిరిస్తున్నది ఈ విధానాలను జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలనే అత్యుత్సాహంతో అమలు చేస్తున్నారు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారు ఈ భారాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని అధిక ధరలను అదుపు చేయాలని సరసమైన ధరలకు నిత్యావసరాలు అందించాలని కరెంటు చార్జీలు తగ్గించాలని సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది కావున ప్రజానికం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నిచ్చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నావారు సిపిఎం మండల కార్యదర్శి రామకృష్ణ కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**తిరుమల, ఆగష్టు 31**

అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో జరిగే రెండు బ్రహ్మోత్సవాలకు విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశం ఉందని, భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం జిల్లా కలెక్టర్, ఎస్పీ, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్, టీటీడీలోని అన్నివిభాగాల అధికారులతో ఈవో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. సెప్టెంబరు 18న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చేతులమీదుగా శ్రీనివాస సేతు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల హాస్టల్ భవనం, తిరుమలలో విశ్రాంతి గృహాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయన్నారు. గరుడసేవను రాత్రి 7 గంటలకు ప్రారంభించి భక్తులందరికీ దర్శనం కల్పిస్తూ నిదానంగా ముందుకు తీసుకెళతామని తెలిపారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని, వారికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనంతోపాటు మూలమూర్తి దర్శనం కల్పిస్తామని చెప్పారు. బ్రేక్ దర్శనాలకు సిఫారసు లేఖలు స్వీకరించబడవని, స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులను మాత్రమే అనుమతిస్తామని వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు తదితర ప్రివిలేజ్డ్ దర్శనాలను రద్దు చేసినట్టు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మించిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మత్స్యకార ప్రాంతాల్లోని భక్తులకు రోజుకు వెయ్యి మంది చొప్పున బ్రహ్మోత్సవ దర్శనం చేయిస్తామని తెలిపారు. వీరికి ఉచితంగా రవాణా, భోజనం, బస కల్పిస్తామన్నారు.

భక్తుల భద్రత దృష్ట్యా సెప్టెంబరు 22న గరుడసేవ నాడు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేశామన్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు రవాణా, వైద్యం తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. బ్రహ్మోత్సవాల కోసం విభాగాల వారీగా ప్రత్యేక ఏర్పాట్లు చేపడతామని చెప్పారు. భక్తుల కోసం పలు ప్రాంతాల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో తొమ్మిది రాష్ట్రాల నుండి కళాకారులను ఆహ్వానించి వాహనసేవల ఎదుట కళాప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని వివరించారు. వాహనసేవల ఎదుట ఏనుగులు, అశ్వాలు, వృషభాలు ప్రత్యేక అలంకరణలో పాల్గొంటాయని, వీటి నిర్వహణ కోసం కేరళ నుండి నిపుణులను రప్పిస్తున్నామని చెప్పారు. అటవీ శాఖ తిరిగి ఆదేశాలు జారీ చేసే వరకు నడక మార్గాల్లో ఇప్పుడున్న నిబంధనలు కొనసాగుతాయని తెలిపారు.

జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గతేడాది తరహాలోని జిల్లాలోని అన్ని విభాగాలను భాగస్వాములను చేసి శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. టీటీడీతో సమన్వయం కోసం నలుగురు అధికారులను ఇప్పటికే ఏర్పాటు చేశామని, ఎక్సైజ్ చెక్‌పోస్టు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ట్యాక్సీలకు ధరలు నిర్ణయించి స్టిక్కర్లు అంటిస్తామని, రుయా ఆసుపత్రి, ఇతర ప్రాంతాల నుండి వైద్యులను, మందులను అందుబాటులో ఉంచుతామని వివరించారు. ఎస్పీ శ్రీ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు తగినంత మంది సిబ్బందితో పూర్తి భద్రత కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రివర్యుల పర్యటన, గరుడ సేవ, చక్రస్నానం రోజుల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడతామన్నారు. శ్రీవారి ఆలయం, మాడ వీధులు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, అలిపిరి చెక్ పాయింట్ తదితర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతామన్నారు. భక్తుల రద్దీతోపాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తిరుపతి నగరం శివార్లలో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తామన్నారు.

తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతిలోని రైల్వే స్టేషన్, బస్టాండు, భక్తులు సంచరించే అన్ని ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి మెరుగ్గా పారిశుద్ధ్య చర్యలు చేపడతామని తెలిపారు.

# వైసీపీ శ్రేణులు ప్రజలకు అండ ఉంటే ప్రతిపక్షాలనునేను చూసుకుంటా

**వైసీపీ శ్రేణులకు గాడ్ ఫాదర్ వైయస్ జగన్మోహన్ రెడ్డి**

**రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించుటకు కృషి చేస్తా**

**మార్కెట్ యార్డ్ ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయండి**

**సీఎం వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం**

**నందికొట్కూర్ ఆగస్టు 31**

రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజల చేరవేస్తూ ప్రభుత్వ బాధ్యతతో పాటు ప్రజాప్రతినిధులు ప్రజలకు అండగా ఉంటే ప్రతిపక్షాలకు నేను చూసుకుంటా అదేవిధంగా రాష్ట్రంలో అందరినీ విద్యావంతుల్ని చేయడమే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని పట్టణంలోని చాముండి ఫంక్షన్ హాల్ నందు గురువారం మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాలజిల్లా ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి కర్నూల్ ఎమ్మెల్యే ఆర్థర్ కాన్. ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా,షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి లు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . సీఎంకు ప్రజాప్రతినిధుల మద్దతు వెన్నంటి ఉంటే ప్రజల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు, నాయకులు వెనుకబడిన కులాల అభివృద్ధిపై దృష్టి సారించలేదని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో కార్యకర్త స్థాయి నుండి ఎంపీ వరకు గాడ్ ఫాదర్ వైయస్ జగన్మోహన్



రెడ్డి అని అన్నారు. బడుగు, బలహీనవర్గాల్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో బీసీ బిల్లు ప్రవేశపెట్టి స్థానిక సంస్థలు, కార్పొరేషన్లలో 50శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం వై.ఎస్. జగన్‌దే అన్నారు. మరో 20ఏళ్లలో రాష్ట్రం మరో డల్లాస్‌లాగా తయారవుతుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సీఎం చేపట్టిన సంస్కరణల ఫలితంగా ముస్లిం మహిళ కులానికి చెందిన షేక్ రహత్ మార్కెట్ యార్డు చైర్మన్ కాగలిగిందని వివరించారు. రైతుల అభివృద్ధి, సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు.పండిన పంటను అమ్ముకోవడానికి భరోసాను కల్పిస్తూ.. ప్రభుత్వ ఆధ్వర్యంలో గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు కుటుంబానికి అండగా నిలుస్తున్నదన్నారు. రైతుబీమా వంటి ఎన్నో అద్భుత పథకాలతో రైతు అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మార్కెట్ యార్డు అభివృద్ధికి, రైతాంగానికి నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించాలని కమిటీకి సూచించారు. అనంతరం వైస్ చైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి రుణపడి ఉంటానన్నారు. ఈ పదవి రావడంతో తన బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. వ్యవసాయ మార్కెట్ కు అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటుపడతానన్నారు. అనంతరం వైస్ చైర్మన్‌గా మొల్ల షరీఫ్ తో పాటు మరో 10మంది డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరందరితో మార్కెట్‌యార్డు కార్యదర్శి కృష్ణ నాయక్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి. వైస్ చైర్మన్ ప్రశాంతి వైకాపా నాయకులు చంద్రమౌళి ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి జడ్పిటిసి కలిమునిస రమేష్ రెడ్డి ఓంకార్ రెడ్డి. నంద్యాల జిల్లా కర్నూలు జిల్లా. శా ప్ కోఆర్డినేటర్లు. పెరిమాల శ్రీనాథ్. స్వామి దాసు రవికుమార్ జంగంపాడు రాజు పాపన్న రవీంద్రనాయుడు బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్ శాతనకోట సర్పంచ్ జనార్దన్ గౌడ్ మాదన్న గౌడ్ వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇవాళ రైతు భరోసా నిధులు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం రైతులకు ఆర్థిక చేయూత అందించడానికి 15 అక్టోబర్, 2019 నుంచి వైఎస్ఆర్ రైతు భరోసా - పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోంది.. అర్హులైన భూ యజమాని కుటుంబాలను ఈ పథకం కింద లబ్ధిదారులుగా గుర్తించి, వారికి మొదటి విడత రూ. 7500/- మే నెలలో (పీఎం కిసాన్ లబ్ధిరూ. 2000/- లను కలిపి), రెండో విడత రూ. 4000/- అక్టోబర్ నెలలో (పీఎం కిసాన్ లబ్ధిరూ. 2000/- లను కలిపి),మూడో విడత రూ. 2000/- ప్రత్యేకంగా పీఎం కిసాన్ లబ్ధిని జనవరి నెలలో అందజేయడం జరుగుతుంది. అదే విధంగా రాష్ట్రంలో భూమి లేని షెడ్యూల్ తెగలు , షెడ్యూల్ కులం, వెనకబడిన కులాలు, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతు కుటుంబాలకు, దేవాదాయ భూములు అటవీ భూమి సాగుదారులకు సంవత్సరానికి రూ. 13,500/- చొప్పున ఆర్థిక సహాయం 3 విడతలలో రైతుల ఖాతాలలోకి రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుంది. మొదటి విడత రూ. 7500/- లబ్ధిని మే నెలలో, రెండో విడత రూ. 4000/- లబ్ధిని అక్టోబర్ నెలలో, మూడో విడత రూ. 2000 లబ్ధిని జనవరి నెలలో అందజేస్తున్నారు. 2022-23 సంవత్సరంలో మొత్తం లబ్ధిదారులు : 51,40,943భూ యజమాని కుటుంబాలు : 49,26,041భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వాస్తవ సాగుదారులు: 1,23,871అటవీ భూమి సాగుదారులు : 91,031లబ్ధి మొత్తం : రూ.6944.50 కోట్లు (వైఎస్ఆర్ రైతు భరోసా లబ్ధి : రూ.4015.94 కోట్లు + పీఎం కిసాన్ లబ్ధి: రూ.2928.56 కోట్లు)ఈ ఏడాది 2023-24 సంవత్సరం మొదటి విడత లబ్ధి జూన్ 1న భూ యజమానులు, అటవీ భూమి సాగుదారులకు రూ.3833.21 కోట్లు విడుదల చేయడం జరిగింది. కౌలు దారులకు మొదటి విడత లబ్ధి ఆగస్టు 31న విడుదల చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. రూ.109.74 కోట్లు 14,6324 భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వాస్తవ సాగుదారులకు (3631 దేవాదాయ భూమి సాగుదారులతో కలిపి) అందించడం జరుగుతుందని,దీనితో 2023-24 వ సంవత్సరంలో మొదటి విడత లబ్ధి మొత్తం 52,57,263 రైతులకు రూ. 3942. 95 కోట్లు అందుతుంది.మొత్తం లబ్ధిదారులు : 51,10,939భూ యజమాని కుటుంబాలు : 50,19,187అటవీ భూమి సాగుదారులు : 91,752లబ్ధి మొత్తం : రూ.3833.21 కోట్లు (వైఎస్ఆర్ రైతు భరోసా లబ్ధి: రూ.2829.37 కోట్లు + పీఎం కిసాన్ లబ్ధి: రూ.1003.84 కోట్లు)గా లెక్కలు చెబుతున్నాయి. 2019-20 నుంచి ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా మొత్తం రూ.31005.04 కోట్ల లబ్ధి రైతు కుటుంబాలకు అందించడం జరిగినదని ప్రభుత్వం ప్రకటించింది

# కీలక సమాచారాల్ని భూమికి అందజేసిన చంద్రయాన్-3

(మొదటిపేజీ తరువాయి)

మాధ్యమంగా షేర్ చేస్తున్న విషయం తెలిసిందే. ల్యాండర్, రోవర్ పంపించే సమాచారాలతో పాటు వీడియోలని సైతం పోస్ట్ చేస్తూ వస్తోంది. ఇప్పుడు తాజాగా ఇస్రో సంస్థ మరో వీడియోని విడుదల చేసింది. ఒక చంటి పిల్లాడు తన తల్లి ముందు ఎలా చిలిపి పనులు చేస్తాడో.. ల్యాండర్ ముందు రోవర్ కూడా అలాగే చేస్తూ ఈ వీడియోలో కనిపించింది. తన చుట్టూ తానే చక్కర్లు కొడుతూ.. సరదాగా ఆడుకుంటుండడాన్ని ఈ వీడియోలో మనం చూడొచ్చు. ఈ వీడియోని ఇస్రో షేర్ చేస్తూ.. "సురక్షితమైన మార్గాన్ని ఎంపిక చేసుకోవడంలో భాగంగా ప్రజ్ఞాన్ రోవర్ తన చుట్టూ తానే చక్కర్లు తిరుగుతోంది. ప్రజ్ఞాన్ భ్రమణాన్ని ల్యాండర్ ఇమేజర్ కెమెరా బంధించింది. చందమామ పెరట్లో చిన్న పిల్లాడు (రోవర్) ఉల్లాసంగా ఆడుకుంటుంటే.. తల్లి (ల్యాండర్) ఆప్యాయంగా చూస్తున్నట్లు ఉంది కదూ" అంటూ రాసుకొచ్చింది.

# జీ20 సమిట్ కు ఏఐ కెమెరాలతో నిఘా

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలిస్తున్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తో పాటు ఆర్మీ హెలికాప్టర్లు జల్లెడ పడుతున్నాయి. యాంటీ డ్రోన్ సిస్టమ్‌ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ సమస్య కలగకుండా పూర్తిగా లాక్‌డౌన్ పెట్టారు. అంతే కాదు. పోలీసులు పలు చోట్ల తనిఖీలు చేపడుతున్నారు. ఆ రెండు రోజుల పాటు వ్యాపారాలూ బంద్ చేయాల్సిందేనని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ హాజరు కానున్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కీ భారత్ ఆహ్వానం పంపినప్పటికీ ఆయన రావడం లేదని తెలుస్తోంది. ఢిల్లీ, ఔఅఖీ ప్రాంతాల్లోని హోటల్స్‌లో రూమ్స్ బుకింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఎఅ ఓజీబీటీఎజీ, తాజ్ ప్యాలెస్, ది ఇంపీరియల్ సహా పలు ఫైవ్ స్టార్ హోటళ్లలోని రూమ్స్ బుకింగ్స్ పూర్తయ్యాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఐటీసీ మౌర్య హోటల్‌లో స్టే చేయనున్నారు. జీ 20 వెన్యూ వద్ద 50 ఆంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచనున్నారు. మెడికల్ స్టాఫ్ కూడా అందుబాటులో ఉంటుంది. హోటల్స్, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది ఎప్పటికప్పుడు కమ్యూనికేట్ అవ్వాలని కేంద్రం ఆదేశించింది. మెడికల్ ఎమర్జెన్సీ పరిస్థితి తలెత్తితే వెంటనే చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని తేల్చి చెప్పింది. రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ వద్ద ఇందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో పాటు ంఎఎటూ వద్ద కూడా ఏర్పాట్లు చేశారు. లేబర్ కమిషనర్ ఆఫీస్‌తో పాటు ఢిల్లీ ప్రభుత్వం ఢిల్లీలోని వ్యాపారులందరికీ నోటీసులు పంపింది.

# అంబెడ్కర్ సార్... మా మొర ఆలకించండి..."

**అన్నయ్య"లు మాకు అండగా నిలువండి...**

**జగిత్యాలలో ఏఎన్ఎంలు వినూత్న రీతిలో రాఖీలు కట్టి నిరసన**

**జగిత్యాల**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలమని చూడకుండా మా డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపడం లేదు సార్...మీరే మాకు పెద్ద దిక్కు మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్ట్ ఏఎన్ఎం లు అంబెడ్కర్ విగ్రహానికి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి తమ గోడువేళ్లబోసుకున్నారు. అంబెడ్కర్ సార్ ... మేము గత 16 ఏళ్లుగా గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు వైద్య సేవలందిస్తూ చాలీ చాలని జీతాలతో బతుకు బండి లాగిస్తున్న కాంట్రాక్ట్ , సెకండ్ ఏఎన్ఎంలము... మా ఉద్యోగాలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని 16 రోజులుగా సమ్మె చేస్తూ వివిధ రకాలుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు... ఇక మీరైన మా మొర అలకించండంటూ తెలంగాణ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ఆధ్వర్యంలో గురువారం ఏఎన్ఎం లు రాఖీ కట్టి జగిత్యాలలో వినూత్న నిరసన తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న శిబిరం నుండి ఏఎన్ఎం లు ర్యాలీగా అంబెడ్కర్ చౌరస్తాకు చేరుకుని మాకు న్యాయం జరగాలని చౌరస్తాలో బైక్ పై వెళ్తున్న బ్రదర్స్, ఆటో ఆత్మీయులు, పోలీసు అన్నలు ,బస్సును నడిపే డ్రైవర్స్ పెద్ద అన్నలు, పాత్రికేయ సోదరులకు, యాచకులకు రాఖీలు కట్టి మీ అక్క,చెల్లెళ్ళకు అండగా నిలవాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ రాఖీ పండుగను ఇళ్లల్లో అన్న, తమ్ముళ్ల ఆత్మీయతను పంచుకుంటూ రాఖీ కట్టి జరుపుకునే వారమని, కేసీఆర్ పుణ్యమా.. అని.. రోడ్డెక్కి మా సోదరులకు రాఖీ కట్టే పరిస్థితి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలను కుటుంబ సభ్యులతో ఇంట్లో జరుపుకోలేని స్థితిలో ఉన్నామని వాపోయారు. సమ్మె చేస్తున్న ఏ ఎన్ ఎం లకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులను అధికారుల ద్వారా పంపించిందని వాటిని వెనక్కి తీసుకోవాలని మధురిమ డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు, వ్రాత పరీక్ష లేకుండా ,జులైలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని, అంతవరకు సమ్మె విరమించేదిలేదన్నారు. మా అనుభవాలను పరిగణలోకి తీసుకుని రెగ్యులర్ చేసి, ఇంకా ఖాళీలుంటే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసుకోవాలని ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి చొరవ చూపాలని మధురిమ కోరారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా..ఎంపీ...?

**విశాఖపట్టణం, ఆగస్టు 31:**

విశాఖపట్నంలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్ని గెలిచి తీరాలని భావిస్తున్న వైసీపీ విశాఖ తూర్పులో ఎంపీ ఎంవివి సత్యానారాయణను బరిలో దింపాలని భావిస్తోంది. వెలగపూడి రామకృష్ణబాబు హ్యాట్రిక్ విజయాలకు బ్రేకులు వేయాలని భావిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖపట్నం తూర్పు సెగ్మెంట్ నుంచి ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ బరిలో దిగుతారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఎంపీ సత్యానారాయణ త్వరలో తూర్పు నియోజకవర్గ బాధ్యతలు చేపడతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.విశాఖపట్నం జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలను దక్కించుకోవాలని భావిస్తోన్న వైసీపీ అందుకు అనుగుణంగా అభ్యర్థులను రంగంలోకి దింపుతోంది. విశాఖ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న వెలగపూడి రామకృష్ణ బాబు వరుసగా హ్యాట్రిక్ విజయాలు సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో వెలగపూడిని ఓడించడానికి వైసీపీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.దీంతో ఈసారి ఎలాగైనా వైసీపీ జెండా ఎగురవేయాలని భావిస్తున్న వైసీపీ.. వెలగపూడిపై అదే సామాజిక వర్గానికి చెందిన ఎంవివిని పోటీకి నిలపనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీవీ తూర్పు



నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగేందుకు అధిష్ఠానం పచ్చజెండా ఊపింది ఎంపీ సత్యనారాయణ.. స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ జి.వెంకటేశ్వరరావు(జీవీ)తో కలిసి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం అక్కరమాని విజయనిర్మల తూర్పు నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చూస్తున్నారు. విశాఖ ఎంపీగా ప్రస్తుత ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పోటీచేసే అవకాశాలున్నట్లు చెబుతున్నారువిశాఖ తూర్పు టికెట్టు కోసం వీఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మధ్య గత కొంతకాలంగా పోటీ ఉంది. గత ఎన్నికల్లో అక్కరమాని విజయ నిర్మల పోటీ చేసి ఓడిపోయారు. 2014లో వంశీకృష్ణ వైకాపా తరఫున పోటీచేసి ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తోంది.విశాఖ 'తూర్పు'లో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆయనపై అదే సామాజికవర్గానికి చెందిన బలమైన అభ్యర్థిని పోటీలో నిలపాలని భావించిన వైసీపీ చివరకు ఎంవీవీ పేరు ఖరారు చేసినట్లు చెబుతున్నారు. యాదవ సామాజికవర్గానికి చెందిన గొలగాని, అక్కరమాని, వంశీకృష్ణలు గతంలో సీఎంను కలిశారు. ముగ్గురిలో ఎవరికి టికెట్టు ఇచ్చినా కలిసి పనిచేస్తామని చెప్పారు.గతంలో చేసిన ప్రయోగాలు విఫలమైన నేపథ్యంలో వారి స్థానంలో ఎంవివిని అభ్యర్థిగా ఖరారు చేయాలని జగన్ నిర్ణయించారు. టికెట్టు ఆశించిన వారు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆదేశించారు.

# చైనా మరో లొల్లి...

**బీజింగ్, ఆగస్టు 31:**

చైనా మళ్లీ మరో వివాదానికి తెర లేపింది. అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్ తమ భూ భాగమేనని పేర్కొంటూ కొత్త మ్యాప్ ను రూపొందించింది. ఈ మ్యాప్ పై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.2023 స్టాండర్డ్ ఎడిషన్ పేరుతో చైనా కొత్త మ్యాప్ ను రూపొందించింది. ఆ మ్యాప్ లో మళ్లీ తప్పుడు సరిహద్దులతో వివాదానికి తెర లేపింది. భారత్ కు చెందిన అరుణాచల్ ప్రదేశ్, అక్సాయి చిన్ లతో పాటు సౌత్ చైనా సీ, తైవాన్ కూడా చైనా తమ సొంత భూభాగమేనని పేర్కొంటూ ఆ మ్యాప్ ను రూపొందించింది. తైవాన్, సౌత్ చైనా సీ కూడా తమదేనంటూ చైనా మ్యాప్ ను రూపొందించడంపై అంతర్జాతీయంగా కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి చైనా తీరుపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలియజేసింది. దౌత్య మార్గాల ద్వారా చైనాకు అభ్యంతరాన్ని తెలియజేసినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. చైనా వ్యవహార తీరు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత సంక్లిష్టమవుతాయని వ్యాఖ్యానించింది. అరుణాచల్ ప్రదేశ్ భారత్ లో అంతర్భాగమని, ఈ విషయంలో ఎలాంటి చర్చోపచర్చలకు తావు లేదని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. మరో 10 రోజుల్లో ఢిల్లీలో ప్రతిష్టాత్మక జీ 20 సదస్సు జరగనుంది. ఆ సదస్సును జీ 20 అధ్యక్ష హోదాలో భారత్ నిర్వహిస్తోంది. ఆ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ హాజరవుతున్నారు. ఈ పరిస్థితుల్లో చైనా భారత్ ను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తుండడం గమనార్హం.

# హైదరాబాద్ లో రేవ్ పార్టీ భగ్నం

**హైదరాబాద్, ఆగస్టు 31:**

హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపుతున్నాయి. మాధపూర్ పరిధిలో ఓ అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ జరిగింది. దీన్ని పోలీసులు భగ్నం చేశారు. ఇక్కడ ఓ నిర్మాతతోపాటు ఐదుగురు ప్రముఖులను అరెస్టు చేశారు. మాధాపూర్ పరిధిలోని విఠల్‌రావ్ నగర్‌లో వైష్ణవి అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ జరిగింది. యాంటీ నార్కోటిక్ బ్యూరో సిబ్బంది విషయాన్ని తెలుసుకొని దాడి చేసింది. ఈ దాడిలో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. భారీగా కొకైన్, ఎల్ఎస్‌డీని స్వాధీనం చేసుకున్నారు. సినీ ప్రముఖులను కూడా పట్టుకున్నారు. నిర్మాత వెంకట్‌తోపాటు పలువురిని అరెస్టు చేశారు. పోలీసుల రైడ్‌లో సినీ నిర్మాత వెంకట్‌తోపాటు బాలాజీ, కె. వెంకటేష్‌రెడ్డి, డి. మురళి, మధుబాల,మేహక్‌ను ?రెస్టు చేశారు. వీరి నుంచి సుమారు లక్ష రూపాయల విలువైన కొకైన్, ఎల్ఎస్‌డీని స్వాధీనం చేసుకున్నారు. ఈ పార్టీలో కొందరు టాలీవుడ్‌కు సంబంధించిన యువతులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. పోలీసులు మాత్రం దీనిపై ఇంత వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కొన్ని రోజుల నుంచి డ్రగ్స్‌పై హైదరాబాద్ పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. అసలు డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయి. హైదరాబాద్‌లో ఎవరెవరికి సప్లై అవుతుందో తెలుసుకునే పనిలో ఉంది నార్కోటిక్ బ్యూరో. ఈ క్రమంలోనే రేవ్ పార్టీ సంగతి బయటకు వచ్చింది. గతంలో కూడా వెంకట్‌పై ఆరోపణలు వచ్చాయి. అందుకే అప్పటి నుంచి ఆయనపై కన్నేసి ఉంచారు పోలీసులు. ఈ నిఘాకు ఇప్పుడు చిక్కుకున్నాడు వెంకట్. గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి ఇక్కడ పార్టీ ఏర్పాటు చేసినట్టు గుర్తించారు. అసలు వీళ్లకు డ్రగ్స్ సప్లై చేసింది ఎవరు? ఇందులో ఇంకా ఎవరెవరు ఉన్నారు. నెట్‌వర్క్‌ను పట్టుకునే పనిలో ఉన్నారు పోలీసులు. ప్రస్తుతం చిక్కిన వారి వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో కొందరికి డ్రగ్స్ కేసుల్లో మూలాలు ఉన్నట్టు తెలుస్తోంది. వారి ఫోన్లను స్వాధీనం చేసుకొని అందులో ఉండే నెంబర్లు, తరచూ ఫోన్లో మాట్లాడే వారి వివరాలు తెలుసుకుంటున్నారు.

# రాజన్నదొరకి నెగిటివ్ రిపోర్ట్

**విజయనగరం, ఆగస్టు 31:**

ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో ఐదుగురు డిప్యూటీ సీఎంలు ఉన్నారు. వారిలో ఒకరు సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర. ఉమ్మడి విజయనగరం జిల్లాలో వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేతల్లో ఆయన ఒకరు. నాలుగు సార్లు గెలిచారు. కానీ ఆయనకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ భరోసా లేకుండా పోయింది. ఆయన నియోజకవర్గంలోనే గిరిజన వర్శిటీకి శంకుస్థారన చేసిన సీఎం జగన్... మరోసారి రాజన్నదొరను ఆదరించాలని అక్కడి ప్రజలకు పిలుపునివ్వలేదు. దీంతో వైసీపీలో చర్చ ప్రారంభమయింది. 2019లో పాదయాత్రలో భాగంగా సాలూరు వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగసభలో రాజన్నదొర పై ప్రశంసల వర్షం కురిపించారు. గిరిజనుడైన రాజన్నదొర నీతిమంతుడని, రూ.30 కోట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చినా పార్టీ ఫిరాయించలేదని కితాబిచ్చారు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి ఆయనేనని కూడా అప్పుడే ప్రకటించారు. అయితే మళ్లీ ఎన్నికల సీజన్ వచ్చే సరికి పెట్టిన బహిరంగసభలో మాత్రం రాజన్నదొర గురించి కనీసం ఒక్క మాట కూడా



చెప్పలేదు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క వరం కూడా ప్రకటించలేదు. సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడిన సమయంలో డిప్యూటీ సిఎం రాజన్నదొర పక్కనే నిలబడ్డారు. అయినా పట్టించుకోలేదు. 2024లో జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మళ్లీ రాజన్నదొరని ఆశీర్వదించాలని చెప్పకపోవడంతో టిక్కెట్ లేదని వైసీపీ వర్గాలు ఓ అంచనాకు వస్తున్నారు. ఇటీవల కాలంలో కురుపాం నియోజకవర్గంలో సిఎం జగన్ పర్యటించారు. అక్కడ నిర్వహించిన సభలో సిఎం జగన్ మాజీ మంత్రి పుష్పశ్రీవాణి గురించి ప్రస్తావిస్తూ ...నున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పుష్పశ్రీవాణిని మళ్లీ గెలిపించాలని కోరారు. కానీ సాలూరు నియోజకవర్గ పరిధిలో జరిగిన గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపన సభలో మాత్రం రాజన్నదొర ఊసెత్తని పరిస్థితి కనిపించింది. అధికారపార్టీలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో రానున్న ఎన్నికలు సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టవచ్చునని పలువురు భావిస్తున్నారు.వైసిపి అధిష్టానం పోటీచేసే అభ్యర్థులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరుపై రహస్యంగా సర్వేలు నిర్వహిస్తోంది. ఐ ప్యాక్ సిబ్బంది నియోజకవర్గాల పరిస్థితుల్ని అధ్యయనం చేస్తున్నారు. నియోజకవర్గ పార్టీపై నియంత్రణ లేకపోవడం, మండలాలు, పట్టణంలో నాయకుల మధ్య నెలకొన్న గ్రూపు రాజకీయాలను చక్కదిద్దడంలో వైఫల్యం, డిప్యూటీ సిఎం, మంత్రి హోదాలో జిల్లా రాజకీయాలను ప్రభావితం చేసే రీతిలో వ్యవహరించకపోవడం వంటివి ఆయనకు మైనస్ అవుతున్నాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోయినా ఎంపీ టిక్కెట్ ఇస్తారని రాజన్న దొర అనుకుంటున్నరు. అందుకే ఆయన కూడా హైకమాండ్ పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయడం లేదని చెబుతున్నారు.

# 15 దుకాణాలు ఆగ్నికి ఆహుతి

**నంద్యాల**

శ్రీశైలంలోని లలితాంబికా దుకాణంలో భారీ ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం అర్ధరాత్రి దాటాక ఎల్ బ్లాక్ సముదాయంలో మంటలు చేలరేగాయి. ఘటనలో దాదాపు 15 దుకాణాలు కాలిబూడిదయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. భారీగా ఎగిసిపడుతున్న మంటలను అగ్నిమాపక సిబ్బంది అతి కష్టంపై అదుపులోకి తీసుకువచ్చారు. శ్రీశైలం దేవస్థానం ఈవో లవన్న ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనలో సుమారు రూ.2 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారుల అంచనా. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

# చదువుల తల్లులు...భారతి, షీలా స్ఫూర్తి ప్రదాతలు

**గుంటూరు, ఆగస్టు 31:**

అతనో ఆటో డ్రైవర్. సంపాధించిన కొద్ది మొత్తంతోనే ఇంటిని నెట్టుకొస్తున్నాడు. కానీ పిల్లలతో పాటు భార్యను కూడా చదివిస్తున్నాడు. ఆయన కష్టాన్ని, తనపై ఉన్న ప్రేమ, గౌరవాన్ని అర్థం చేసుకున్న ఆమె కష్టపడి చదివింది. పీహెచ్డీ పూర్తి చేసింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ పట్టా అందుకోనున్నారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం పెదరావూరు గ్రామానికి చెందిన ఈపూరి షీల డిగ్రీ చదువుతున్న సమయంలోనే పెళ్లి జరిగింది. 2003వ సంవత్సరంలో ఆటో డ్రైవర్ అయిన కరుణాకర్ తో తల్లిదండ్రులు వివాహం చేసి పంపించారు. అయితే ఆమెకు చదువుపై ఉన్న ఆసక్తి గమనించిన ఆమె భర్త ఆమెను చదివించడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే వీరికి ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. ప్రస్తుతం వీరికి ఇంజినీరింగ్ చదువుతున్న బాబు, ఇంటర్ చదువుతున్న పాప ఉన్నారు. ఆటో నడుపుకుంటూ వచ్చిన డబ్బుతోనే పిల్లలతో పాటు భార్యను కూడా చదివించాడు. వీళ్ల కోసం నిరంతరం కష్టపడుతూనే ఉన్నాడు. ఈక్రమంలోనే "ఆరోగ్య సంరక్షణ రంగంలో సేవల నాణ్యత" అనే అంశంపై షీల పరిశోధన చేశారు. ఇందుకుగాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి మంగళవారం పీహెచ్డీ పట్టా అందుకోనున్నారు. ఆమె గైడ్ డాక్టర్ నంబూర్ కిషోర్ వద్ద ఈ పీహెచ్డీని పూర్తి చేశారు. అయితే తాను ఈరోజు ఏం సాధించినా అది తన భర్త ఘనతే అని షీల చెబుతున్నారు. డిగ్రీ తర్వాత రెగ్యులర్ విధానంలో ఎంకామ్ చేసి, తర్వాత దూర విద్య ద్వారా ఎంహెచ్ఆర్ఎమ్ పూర్తి చేసింది షీల. ఆ తర్వాత ఏపీ సెట్ క్వాలిఫై అయింది. ఆ తర్వాతే పీహెచ్డీ అందుకోవాలనుకొని దాని కోసం కృషి చేసింది. ప్రభుత్వ అధ్యాపకురాలు కావాలన్నది తన లక్ష్యం అని... ప్రస్తుతం తెనాలిలోని వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాలలో కామర్స్ అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు. అనంతపురం జిల్లా శింగనమల





మండలం నాగులగుడ్డం అనే ఓ మారుమూల పల్లె. నిత్యం కూలి పనులు చేసి భారతి డాక్టర్ అయ్యింది. రసాయన శాస్త్రంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం. పీహెచ్‌డీ పట్టా అందుకోవడానికి వేదిక మీదకు భర్త, కూతురు కలిసి వచ్చింది భారతి. పారగాన్ చెప్పులూ, ఓ సాదా చీర కట్టుకొచ్చిన ఆమె ఆహార్యాన్ని చూసి వేదికమీది పెద్దలసైతం ప్రత్యేక గౌరవం ఇచ్చారు. పేదరికం లక్ష్యసాధనకు అడ్డంకి కాదని రుజువు చేసింది. తల్లిదండ్రులకు ముగ్గురాడపిల్లలు. వారిలో ఈమే పెద్దది. వీరందరి బాధ్యతల భారం, కుటుంబ ఆర్థిక స్థితి బాగోలేక మేనమామ శివప్రసాద్‌తో పెళ్లి చేశారు. భవిష్యత్తు గురించి ఎన్ని కలలున్నా...ఆ విషయం భర్తకు చెప్పలేక పోయింది. అతడే ఆమె కోరికను అర్థం చేసుకున్నాడు. పై చదువులు చదివేందుకు ప్రోత్సాహం అందించాడు. భారతి కూడా తమ జీవితాలను బాగు చేసుకోవడానికి ఇదో అవకాశం అనుకుంది. భర్త ఆర్థిక పరిస్థితీ అంతంత మాత్రమే. అందుకే కొన్నిరోజులు కాలేజీకి వెళ్తూ, మరికొన్ని దినాలు కూలీపనులు చేస్తూనే అనంతపురం ఎస్-ఎస్‌బీఎన్‌లో డిగ్రీ, పీజీ పూర్తి చేసింది. తన కూతురు గాయత్రి. ఆ బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూనే చదువూ, పనులూ సమన్వయం చేసుకునేది. రోజూ రాత్రి పొద్దుపోయే వరకూ, మళ్లీ కోడి కూయక ముందే లేచి పుస్తకాలతో కుస్తీ పట్టేది. కాలేజీకి వెళ్లాలంటే ఊరి నుంచి కనీసం 28 కిలో మీటర్లు ప్రయాణించాలి. రవాణా ఖర్చులు భరించలేని పరిస్థితి. అందుకే, ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని గార్లదిన్నె వరకూ నడిచి వెళ్లి అక్కడ బస్సెక్కేది. ఇన్ని కష్టాల మధ్యా భారతి డిగ్రీ, పీజీ మంచి మార్కులతో పూర్తిచేసింది. అది చూసి భర్త, టీచర్లూ పీహెచ్‌డీ దిశగా ఆలోచించమన్నారు. ప్రయత్నిస్తే ప్రొఫెసర్ డా.ఎంసీఎస్ శుభ దగ్గర 'బైనరీ మిక్చర్స్' అంశంపై పరిశోధనకు అవకాశం లభించింది. ఇందుకోసం వచ్చే ఉపకార వేతనం భారతికి కొంత సాయపడింది. అయినా తను కూలి పనులు మానలేదు.

# వ్యవసాయ కూలీలుగా బెంగాలీల వలస

**ఖమ్మం, ఆగస్టు 31:**

పినపాక ఏజెన్సీలో గత కొద్ది సంవత్సరాలుగా కూలీల కొరత ఏర్పడింది. పినపాక మండలంలోని గోదావరి తీర ప్రాంతంలో మిర్చిని ఎక్కువగా పండిస్తుంటారు రైతులు. కమర్షియల్ క్రాఫ్‌గా ఉన్న మిర్చికి అధిక ధర ఉండడంతో అనేక మంది రైతులు మిర్చి సాగుపైనే దృష్టి సారించారు. ఈ క్రమంలో కూలీల కొరత ఏర్పడింది. ఎవరికివారు అధిక ధరలు చెల్లిస్తూ తమ పంట పొలాలలో పని చేపించుకునేందుకు కూలీల కోసం పోటీ పడుతుండడంతో గ్రామాల్లో కూలీలకు డిమాండ్ పెరిగింది. దీంతో గత రెండు సంవత్సరాలుగా అక్కడికి సీజనల్ గెస్టులు వస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు బెంగాలీ వాసుల కోలాహలం కనిపిస్తుంది. పశ్చిమ బెంగాల్ నుండి అనేకమంది కూలీలు ఇక్కడ పనిచేసేందుకు రావడం గత రెండేళ్లుగా ఆనవాయితీగా మారింది. సుమారు 100 మంది కలిగిన ఈ బృందం పినపాక మండలంలో మకాం వేసుకుని రెండు నెలల పాటు ఇక్కడ పనిచేసి వెళ్తుంటారు.వర్షాకాలంలో ముఖ్యంగా రైతులు కూలీలు దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నారు. వరి పండించే రైతులకు సాగు కష్టతరంగా మారింది. వరి నాట్లు వేసేందుకు స్థానికంగా ఉండే కూలీలు ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తుండడంతో రైతులకు వరి సాగు భారంగా మారింది. ఈ నేపథ్యంలోనే కొందరు స్థానిక రైతులు పశ్చిమబెంగాల్ నుండి కూలీల తీసుకురావడం మొదలుపెట్టారు.. స్థానిక కూలీలతో పోల్చుకుంటే వీరికి తక్కువ డబ్బులు చెల్లిస్తారు. అలాగే పని కూడా చాలా నీట్ గా ఉండడం, నాట్లు వరుస క్రమంలో వేయడం వీరి ప్రత్యేకత. అతి తక్కువ ఖర్చుతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరగా వరి నాట్లు పూర్తవుతుండడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ వీరితో పని చేయించుకునేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు బెంగాల్ కూలీలతో ఈ ప్రాంతం సందడిగా మారుతుంది. వీరి భాష, మాటలు, అలవాట్లు కొత్తగా ఉండడం ఇక్కడి ప్రజలను ఆకర్షిస్తుంటుంది. ఉదయం ఆరు గంటలకే పంట చేల్లోకి వెళ్లేటువంటి వీరు అలుపు లేకుండా చీకటి పడేంత వరకు పనిచేస్తుంటారు. ఈ బెంగాలీ కూలీల గురించి చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ప్రచారం జరగడంతో.. తమకు కూడా అక్కడి కూలీలు కావాలని ఆయా ప్రాంతాల రైతులు అడుగుతున్నారు. స్థానికంగా ఉంటున్నవారు.. పని సరిగ్గా చేయడం లేదని.. ఇలా మంచిగా పని చేసేవారికి ఒక రూపాయి ఎక్కువ ఇచ్చినా తప్పు లేదంటున్నారు.

## సోదరభావానికి ప్రతీక రక్షాంధన్



**హైదరాబాద్**
సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్ అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా గురువారం వెస్ట్ మారెడ్ పల్లి లోని తన నివాసానికి మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి మంత్రి చేతికి రాఖీలు కట్టారు. అమీర్ పేట మాజీ కార్పొరేటర్ తో పాటు బన్సీలాల్ పేట, అమీర్ పేట, సనత్ నగర్, బేగంపేట, మొండా మార్కెట్ తదితర ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు, ముస్లీం మహిళలు కూడా మంత్రికి రాఖీలు కట్టి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బ్రహ్మకుమారిలఆధ్వర్యంలో కూడా మంత్రికి రాఖీలు కట్టారు.

## నిత్య అన్నదాన కార్యక్రమాలకు కొరకు విరాళాలు



**కౌతాళం**
మండల పరిధిలో ఉరుకుందశ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన నిత్య అన్నదాన కార్యక్రమాలు కొరకు ? 1,00,116/- ఆదోని వాస్తవ్యులు తమ్మలి అమ్మన్న కుటుంబ సభ్యులు విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు ప్రకాష్ స్వామి, మరియు దేవస్థాన సిబ్బంది ఉమేష్ పాల్గొన్నారు.

## అర్బన్ సీఐ యుగంధర్ ను సత్కరించిన మాస్ కమిటీ ప్రతినిధులు



**బద్వేలు**
బద్వేలు అర్బన్ సీఐ పి యుగంధర్ ను గురువారం బద్వేలు మాస్ కమిటీ ప్రతినిధులు సత్కరించారు ఆయనకు పూలమాల వేసి శాలువా కప్పి సత్కరించారు మాస్ కమిటీ అధ్యక్షుడు రఫీ పలువురు ముస్లిం పెద్దలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే పలువురు సిఐని కలిసి సత్కరించారు గతంలో యుగంధర్ గోపవరం ఎస్సై గా పనిచేశారు బద్వేలు అర్బన్ సీఐగా ఆయన నాలుగు రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించారు

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం మరింత భద్రం

**తిరుపతి**
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ భద్రతను మరింత పటిష్టత చేయనున్నారు. తీవ్రవాదుల దాడులను సైతం ఎదుర్కొనేలా అధునాతన టెక్నాలజీని ఉపయోగించనున్నారు. ఈ నేపథ్యంలోతిరుమల తిరుపతి దేవస్థానముల ముఖ్య నిఘా మరియు భద్రతాధికారి నరసింహ కిషోర్, తిరుపతి జిల్లా ఎస్.పి పరమేశ్వర్ రెడ్డి , ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ నగేష్ బాబు ఆదేశాల మేరకు ఆక్టోపస్ పోలీసు దళం, నిఘా మరియు భద్రత విభాగం, పోలీసు, సంబంధిత శాఖల సమన్వయంతో గురువారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తీవ్రవాదుల దాడులను ఎలా ఎదుర్కొనాలి భక్తులను వారి నుండి క్షేమంగా ఎలా రక్షించాలి అనే అంశంపై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ఏవీఎస్ఓ శైలేంద్ర బాబు వి. ఐ రామ్మోహన్ తిరుచానూరు సి. ఐ శివ ప్రసాద్ రెడ్డి,ఎస్. ఐ వెంకట సుబ్బయ్య, ఆక్టోపస్ టీం,నిఘా మరియు విజిలెన్స్ విభాగం ,పోలీస్ శాఖ వారు తదితరులు పాల్గొన్నారు.

# తలక్రిందులైన టమాటా రైతులు

**తిరుపతి, ఆగస్టు 31:**



టామాటా పేరు ఎత్తితేనే ప్రజలు వణికిపోయారు. కొండెక్కిన ధరతో సామాన్యుడి ఇంట టమాటా కాస్ట్లీ కూరగాయ అయ్యింది. రెండున్నర నెలల పాటు చూడడమే తప్ప కొనుగోలు చేయలేని స్థితికి టమాటా చేరుకుంది. దేశం మొత్తం టమాటా రేట్లు రెండున్నర నెలల పాటు చుక్కలు చూపించాయి. కొంత మంది రైతులు, వ్యాపారులు నెలలోనే కోట్లకు పడగలెత్తారు. కొన్ని చోట్ల టమాటాల కోసం హత్యలు, దొంగతనాలు జరిగాయంటే రెండు నెలలు పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రెండు నెలలు ఆకాశాన్నంటిన టమాటా ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌లో కిలో టమాటా 11కి చేరింది. ప్రజలు ఊపిరి పీల్చుకుంటుంటే రైతులు మాత్రం లబోదిబోమంటున్నారు. హైదరాబాద్‌లో కిలో రూ. 200 పలికిన టమాటా ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో రూ. 24కి దొరుకుతోంది. ఏపీలో హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో రూ. 218 పలుకగా, ఇప్పుడు కిలో రూ. 11కి విక్రయిస్తున్నారు. జూన్ నుంచి టమాటా ఉత్పత్తి లేకపోవడంతో ధరలు విపరీతంగా పెరిగాయి. చాలా వరకు వంట గదుల్లో టమాటా కనిపించకుండా పోయింది. అదే సమయంలో టమాటా సాగు చేసిన రైతులు కోటీశ్వరులుగా మారారు. ధరలతో కొంతమంది టమాటాలను దొంగతనం చేశారు. రైతులను దోచుకోవడం, చంపడం కూడా జరిగాయి. కొంతమంది టమాటా రైతులు తమ పొలాలను రక్షించుకోవడానికి గార్డులను నియమించుకున్నారు. టామాటాకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో రైతులు జూన్ నెలలో పెద్ద ఎత్తున టమాటా నాటారు. ఈ క్రమంలో ఉల్లి, క్యాలీఫ్లవర్ వంటి పంటలను విస్మరించారు. భారీ రాబడిని ఆశించి టమాటా సాగు చేయడం ప్రారంభించారు. అయితే ఇప్పుడు ధరలు పతనమవడంతో నష్టాల్లో కూరుకుపోయారు. ఏప్రిల్‌లో టమాటా మొక్కలు నాటానని, వాతావరణం అనుకూలించకపోవడంతో ఆగస్టు మొదటి వారం వరకు పంట రాలేదని ఓ రైతు వాపోయాడు. 'ఈ వారం 20 టన్నులు పండించగా రూ. 2.2 లక్షలు వచ్చింది. ఆగస్టు మొదటి వారంలో పంట చేతికి వచ్చి ఉంటే రూ. 30 లక్షల వరకు ఆదాయం వచ్చేది. నేను దురదృష్టవంతుడిని' అంటూ అనంతపురం జిల్లాకు చెందిన టమాటా రైతు వాపోయారు. రాష్ట్రంలో చాలా మంది రైతుల పరిస్థితి ఇదే. పంట చేతికి వచ్చే సరికి ధరలు ఒక్కసారిగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు మాత్రం ధరలు తగ్గడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కిలో టమాటా రూ. 200 పలికితే సామాన్యుడు ఏంతిని బ్రతకాలని ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అంతటా భారీ మొత్తంలో పంట కోతకు సిద్ధంగా ఉంది. కొద్ది రోజుల్లో పెద్ద ఎత్తున టమాటా పంట చేతికి రానుండంతో ధర మరింత తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు అదనపు ఉత్పత్తి ఉందని, ఎగుమతికి అవకాశం లేదని ఏపీ వ్యవసాయ సంఘం ప్రతినిధి రవి కుమార్ అన్నారు. రైతులు తమ ఉత్పత్తులను స్థానికంగా విక్రయించాలని చూస్తున్నారని అన్నారు. టమాటా వేగంగా పాడువుతుందని, పంట కోత కోసిన ఐదు రోజులలోపు విక్రయించాల్సి ఉంటుందన్నారు. లేకపోతే టమాటాలు ఎందుకు పనికిరావని, మరో 10 రోజుల్లో టమాటా ధర కిలో రూ. 6కు తగ్గే అవకాశం ఉందని, ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు

# పురందరేశ్వరీ... టార్గెట్ అయ్యారా

**విజయవాడ, ఆగస్టు 31:**



ఎన్టీఆర్ స్మారక వంద రూపాయల నాణెం విడుదల కార్యక్రమంలో ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి అంతా తానై వ్యవహరించారు. ఇదే సందర్భంలో లక్ష్మీపార్వతికి ఆహ్వానం పంపలేదు. దీంతో అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారామె. పురంధేశ్వరిని రాష్ట్రం నుంచి తరిమి కొడతానంటూ మంగమ్మ శపథం చేశారు. ఇదే సందర్భంలో బీజేపీ-టీడీపీ మధ్య పొత్తు కుదిర్చేందుకు పురంధేశ్వరి మధ్యవర్తిత్వం వహిస్తున్నారని.. టీడీపీని బీజేపీకి దగ్గరగా చేయడం ద్వారా తమను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారనేది వైసీపీ ఆగ్రహం. పురంధేశ్వరి టీడీపీ ఏజెంటుగా బీజేపీలో పని చేస్తున్నారనే వాదనను చాలా ఎగ్రెసివ్‌గా తెర మీదకు తెస్తోంది వైసీపీ. ఇక సోషల్ మీడియాలో వైసీపీ సానుభూతిపరులైతే బీజేపీ అధ్యక్షురాలిని టార్గెట్ చేసుకుని చెలరేగిపోతున్నారు. ఇప్పుడు ఇదే ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఇకపై పురంధేశ్వరి వెళ్లే ప్రతి చోటుకూ తాను వెళ్తాను. ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుణ్ని చేయడంలో చంద్రబాబు కంటే ఎక్కువగా కీలక పాత్ర పోషించింది పురంధేశ్వరే అనే రీతిలో లక్ష్మీ పార్వతి చేసిన కామెంట్స్‌పై గరం గరం చర్చలు జరుగుతున్నాయి. చంద్రబాబు కంటే పురంధేశ్వరే ఆ ఎపిసోడ్‌లో కీలక పాత్ర పోషించారనే రీతిలో మాట్లాడ్డం.. ఆమెను వదిలేదే లేదని ప్రతిజ్ఞ చేయడం చూస్తుంటే.. భవిష్యత్తులో లక్ష్మీ పార్వతి టార్గెట్ పురందేశ్వరేనన్నది రాజకీయ వర్గాల మాట. మరోవైపు వైసీపీ కూడా అదే స్థాయిలో పురంధేశ్వరిని టార్గెట్ చేస్తున్నట్టే కన్పిస్తోంది. బీజేపీ ఏపీ అధ్యక్షురాలిగా ఇలా బాధ్యతలు స్వీకరించారో.. లేదో.. వైసీపీని.. రాష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడమే కాకుండా.. కేంద్రానికి వివిధ సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారాలను వైసీపీ కూడా సీరియస్‌గా తీసుకుందట అధికార పక్షం. ఇక ఇదే సందర్భంలో ఢిల్లీలో జరిగిన ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల కార్యక్రమానికి పొలిటికల్ టచ్ వచ్చింది. ఆ టైంలోనే పొత్తుల చర్చ జరిగిందనే ప్రచారం మొదలైంది. ఆ కార్యక్రమంలో చంద్రబాబు-నడ్డా మాట్లాడుకోవడం ఏపీ రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. ఆ తర్వాత కూడా జేపీ నడ్డా-చంద్రబాబు మధ్య చిన్న పాటి చాయ్ పే చర్చ జరిగింది. దీంతో బీజేపీ ? టీడీపీ దగ్గర అవుతున్నాయా..? అనే ప్రచారం ఊపందుకుంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలను కలిపేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తుండగా.. మరోవైపు బీజేపీ ఏపీ అధ్యక్షురాలి హోదాలో పురంధేశ్వరి ట్రయల్స్ కూడా చాలా వరకు సఫలమైనట్టే కన్పిస్తున్నాయనేది ఏపీ పొలిటికల్ సర్కిల్స్ టాక్. దీనికి తగ్గట్టే ఢిల్లీలో చంద్రబాబు మీడియా ప్రతినిధులతో చేసిన చిట్ చాట్‌లో కూడా బీజేపీకి తాను వ్యతిరేకం కాదని చెప్పే ప్రయత్నం చేశారు. ఇదంతా చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీ టార్గెట్‌గా పొత్తుల రాజకీయం తెర లేస్తోందనే భావన బలంగా వ్యక్తమవుతోందంటున్నారు. దీనికి పురంధేశ్వరి కీలక పాత్ర పోషిస్తున్న క్రమంలో ఆమెను ఇప్పటి నుంచే టార్గెట్ చేసుకోవాలని వైసీపీ భావిస్తున్నట్టుగా కన్పిస్తోంది. మరోవైపు లక్ష్మీ పార్వతి పురంధేశ్వరిని టార్గెట్ చేస్తోన్నా.. బీజేపీ నుంచి ఎవ్వరూ పెద్దగా రియాక్ట్ కాలేదు. ఆమెను మరింత టార్గెట్ చేస్తే ఒంటరి అవుతారా..? లేక పార్టీ నుంచి ఏమైనా సహకారం ఉంటుందా..? అన్న చర్చ మొదలైంది.

# ఐటీ హబ్ లో ఇంటర్నేషనల్ కంపెనీ

**నిజామాబాద్, ఆగస్టు 31:**

: నిజామాబాద్ జిల్లాలో ఐటీ రంగం దూసుకెళ్లే అవకాసం కనిపిస్తోంది. ఇటీవల నిజామాబాద్ లో ఐటీ హబ్ ను ప్రారంభించారు. కొన్ని సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. తాజాగా ఎమ్మెన్సీ కూడా తమ బ్రాంచ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అంతర్జాతీయంగా పేరొందిన ప్రముఖ హిటాచి గ్రూపు సబ్సిడరీ సంస్థ గ్లోబల్ లాజిక్ తన కంపెనీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో ప్రధాన కార్యాలయం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న గ్లోబల్ లాజిక్ సంస్థకు హైదరాబాద్‌లో రెండు క్యాంపస్‌లు ఉన్నాయి. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్‌లో వారి కంపెనీలో ప్రస్తుతం దాదాపు 3,000 మంది పనిచేస్తున్నారు. నిజామాబాద్ ఐటీ హబ్‌లో కంపెనీ ఏర్పాటు చేయడంపై ఈ నెల మొదటి వారంలో ఆ సంస్థ ప్రతినిధులు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో చర్చలు జరిపారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని కవిత ఇచ్చిన హామీ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు నిజామాబాద్ ఐటి హబ్‌ను ఇటీవల సందర్శించారు. అనంతరం కంపెనీ ఏర్పాటుకు ప్రతిపాదించగా కాలిఫోర్నియాలోని వారి ప్రధాన కార్యాలయం అనుమతులు ఇచ్చింది. కల్వకుంట్ల కవితతో సమావేశమైన కేవలం 29 రోజుల్లోనే సంస్థ ఏర్పాటు అవుతోంది. అంతర్జాతీయ సంస్థ గ్లోబల్ లాజిక్ సంస్థ నిజామాబాద్‌లో కంపెనీ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని కవిత సంతోషం వ్యక్తం చేశారు. ఐటీ అభివృద్ధి ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే అపూర్వ స్పందన వస్తోందని తెలిపారు. ఇప్పటికే అనేక మందికి ఉద్యోగాలు లభించాయని, రెండు జాబ్ మేళాలు నిర్వహించామని వివరించారు. గ్లోబల్ లాజిక్ కంపెనీ ఏర్పాటుతో స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లకుండానే యువతకు స్థానికంగానే ఉద్యోగ కల్పన లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఐటీ హబ్ ఆలోచన చేశారని చెప్పారు. నిజామాబాద్ ఐటీ హబ్‌ను భవిష్యత్తులో మరింత విస్తరిస్తామని, భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ కంపెనీలు ఏర్పాటు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇసుక అక్రమ రవాణా లేదు

**గూడూరు**

గూడూరు నియోజకవర్గంలో ప్రతిపక్ష రాజకీయ పార్టీ ఉందా అనే సందేహం కలుగుతుందని ఇసుక అక్రమ రవాణా ఎక్కడ జరగడం లేదని అంతా నిబంధనల ప్రకారమే సరఫరా అవుతుందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగా మురళి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఎమ్మెల్సీ మేరీగా మురళి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాలుగా గూడూరు నియోజకవర్గంలో ప్రతిపక్ష రాజకీయ పార్టీ ఉందా అనే అనుమానం కలుగుతుందని సాధారణంగా అధికార పార్టీ లో ఏమైనా తప్పులు జరుగుతుంటే ప్రతిపక్షం ప్రశ్నిస్తుందని అన్నారు కానీ ఈ నియోజకవర్గంలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ 70, 30% అవినీతిని పంచుకున్నట్లు ప్రజలు అనుమానిస్తున్నారని వెల్లడించారు నిబంధనల ప్రకారమే ఇసుక సక్రమంగా రవాణా జరుగుతుంటే ఎన్నికలు వస్తున్నాయని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం ప్రజల ఎవరు వీటిల్ని నమ్మరని తెలిపారు ఎమ్మెల్యే ని చేసిన పార్టీని సునీల్ కుమార్ వెన్నుపోటు పొడిచి పోయినందుకు ప్రజలు గత ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని గుర్తు చేశారు .

## ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ముఖ్యం

**గూడూరు**

క్రీడలు ఆడడం వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు అని మనిషి ఉన్నతికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు . గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శాప్ మరియు సీనియర్ హాకీ క్రీడాకారుల ఆధ్వర్యంలో అండర్ 15 స్థాయి హాకీ పోటీలో నిర్వహించారు. 12 జట్లు పాల్గొన్నాయి ముగింపు సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే వరప్రసాద్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు అందించారు హాకీ పోటీలో విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని చిన్నతనం నుంచి క్రీడలు ఆడటం వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు అని సూచించారు. మన జాతీయ క్రీడ హాకీలో ధ్యాన్ చంద్ ఒలంపిక్స్ లో పాల్గొని బంగారు పతకం సాధించి దేశ ప్రతిష్టను పెంచారని అన్నారు. చిన్నారులు క్రీడలతోపాటు విద్యలో కూడా బాగా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో దీపక్ ,కరిముల్లా ,వైసిపి నాయకులు అజీజ్ ,నరసయ్య ,మహేంద్ర ,లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు .

## అధిక ధరలకు వ్యతిరేకంగా సీపీఎం అందోళన

**కాకినాడ**

కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, నిరుద్యోగం . అధిక ధరలు, విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై సి.పి.ఎం. సమరభేరి మ్రోగించింది. కాకినాడ నగర ప్రజలు ఆదరించాలని సి.పి.ఎం. నాయకులు విజ్ఞప్తి చేసారు. కాకినాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సి.పి.ఎం. జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జీ., సి.పి.ఎం. సమరభేరి ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, అందుకు తగిన విధంగా ప్రజల ఆదాయాలు పెరగలేదన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వివిధ రూపాల్లో భారీగా విద్యుత్ చార్జీలు వేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సి.పి.ఎం. సమరభేరి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని, సంతకాలు చేయాలని కోరుతున్నామన్నారు. సి.పి.ఎం. నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు సామాన్య, ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మధ్యతరగతి కల్పించాలని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని సి.పి.ఎం. డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. నాయకులు మలక వెంకటరమణ, దుంపల ప్రసాద్, చంద్రమళ్ళ పద్మ, నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకటరమణ, పాలిక రాజేంద్రప్రసాద్, పెండెం సూర్యారావు, రాణి, విజయ్, రాజు, సాయి, వీరబాబు,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో చోరీ నిందితుల అరెస్టు

**మదనపల్లె**

వీఆర్ఎల్ లాజిస్టిక్స్ లిమిటెడ్ నందు చోరీ చేసిన నిందితులను 48 గంటల్లో పట్టుకుని, చోరీ సొత్తు రికవరీ చేయడం జరిగిందని డిఎస్పీ కేశప్ప తెలిపారు. గురువారం మదనపల్లె టుటౌన్ పోలీస్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐలు మహబూబ్ బాషా, సత్యనారాయణ, ఎస్ఐ హేమాద్రి ఉన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఇండస్టియల్ ఎస్టేట్ నందున్న విఆర్ ఎల్ లాజిస్టిక్స్ గోడౌన్ నందు తాళాలు కోసి అందులో ఉన్న 478 జరీ రీళ్లను కొందరు దొంగతనం చేసినట్లు ఫిర్యాదు అందిందన్నారు. ఫిర్యాదు మేరకు సిసి కెమెరాలను పరిశీలించి దొంగతనానికి పాల్పడిన వెంకటరమణ, సత్యనారాయణలను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి ఒక కారు, 5.50 లక్షల రూపాయలు విలువ చేసే జరీ రీళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు.

# సింగిల్ టైమ్ ఎంపీగా గోరంట్ల

**అనంతపురం, ఆగస్టు 31:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ ది ఓ ప్రత్యేకమైన స్టోరీ. పోలీసు అధికారిగా ఉంటూ అధికార పార్టీ నేతల మీద మీసం మెలెసి.. తొడకొట్టి ప్రతిపక్ష పార్టీని మెప్పించి ఏకంగా ఎంపీ టిక్కెట్ పొందారు. అంతే కాదు ఘన విజయం సాధించారు కూడా. కానీ ఐదేళ్లయ్యేసరికి ఆయనకు రాజకీయం గడ్డు కాలం వచ్చేసింది. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ లభిస్తుందా లేదా అన్న డైలమాలో పడిపోయారు. సీఎం జగన్ ను చాలా సార్లు కలిసినా... మళ్లీ నీకే టిక్కెట్ అనే భరోసా దక్కలేదు. అదే సమయంలో.. ఏదో ఓ అసెంబ్లీ నియోజకవర్గంలో అయినా చాన్సిస్తారేమోనని ఎదురు చూస్తున్నా.. ఇంత వరకూ అలాంటి సంకేతాలు రాకపోవడంతో.. మాధవ్ కూడా సైలెంట్ గానే ఉంటున్నారు. పోలీసు అధికారిగానున్న సమయంలోనూ ఆయన చుట్టూ అనేక వివాదాలున్నాయి. ఎంపీ అయిన తరువాత చుట్టుముట్టిన వివాదం ఆయన మొత్తం జీవితాన్నే దెబ్బకొట్టేసిందా అన్నట్టుగా మారింది. మహిళతో నగ్నంగా వీడియో కాల్ మాట్లాడారంటూ సోషియల్ మీడియాలో సాగిన ప్రచారంతో ఆయన ప్రతిష్టను



దెబ్బతీసింది. ఆ వీడియోపై పెద్ద దుమారమే రేగి, తరువాత చల్లారినప్పటికీ ఆయనకు మాత్రం మాయని మచ్చగానే మిగిలింది. అప్పటి నుంచి ఆయన రాజకీయంగానూ అంత క్రీయాశీలకంగా కనిపించడం లేదు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తదితరులు ముఖ్యమైన నాయకులు వచ్చినప్పుడు తప్పా తక్కినప్పుడు ఎక్కడా ఆయన కనిపించడం లేదు. పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల సమీక్షల్లోనూ ఆయనకు పిలుపు రావడం లేదు. మరికొన్ని నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. ఇప్పటికే ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థుల అన్వేషణ మొదలుపెట్టాయి. వైసిపి కూడా ఎవరైతే సరిపోతారన్న దానిపై దృష్టి సారించిందనే చర్చ సైతం నడుస్తోంది. అయితే మాధవ్‌కు ఈసారి అవకాశం దాదాపుగా లేదనే ప్రచారమే సాగుతోంది. దీంతో కొత్తగా టిక్కెట్టు ఆశించే వారు సైతం తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ముఖ్యమైన నాయకులను, ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులను కలువడం, తమకు అవకాశం కల్పించాలన్న విజ్ఞాపనలను సైతం అందజేస్తున్నారు.ఎంపీగా కేంద్రం ద్వారా వచ్చే నిధులతో చేపట్టే కార్యక్రమాలు అనేకముంటాయి. వాటిని సాధించేందుకు ఆయన పెట్టిన కృషి చేయలేదన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు ధర్మవరం, హిందూపురం, సోమందేపల్లి ప్రాంతాల్లో చేనేత పరిశ్రమ విరివిగా ఉంది. ఈ పరిశ్రమకు కేంద్రం ఊతమిస్తోంది. అక్కడి నుంచి ప్రత్యేకమైన నిధులు రాబట్టలేకపోయారన్న విమర్శలున్నాయి. అదే విధంగా ఈ ప్రాంతంలోనే పట్టు పరిశ్రమ ఉంది. ఈ పట్టు రైతులకు, రీలర్లకు రావాల్సిన రాయితీలు రాలేదు. దీనిపైనా ఆయన స్పందించిన దాఖలాలు ఎక్కడా లేవ్న అసంతృప్తి ప్రజ్లలో ఉంది. ఇక రైల్వేకు సంబంధించి కొత్త ప్రాజెక్టు ఏఒక్కటీ ఈ నాలుగేళ్లలో సాధించలేకపోయారని అంటున్నారు. అన్ని విధాలుగా మైనస్‌లు కనిపిస్తూండటంతో మాధవ్ పరిస్థితి ఇబ్బందికరంగా మారింది.

# రోజాకు నగరిలో కష్టాలు...

**తిరుపతి, ఆగస్టు 31:**

ఫైర్ బ్రాండ్ మినిస్టర్ రోజాకు సొంత నియోజకవర్గం నగరిలో కష్టాలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదంటున్నారు. అపోజిషన్ నుంచి అవతలోళ్ళు ఎవరైనా సరే? తన మాటలతో చెడుగుడు ఆడేసుకునే రోజాకు.. లోకల్‌గా మాత్రం మండలాల వారీగా చెక్ పెట్టే నేతలు పెరిగిపోతున్నారట. ప్రస్తుతం నగరిలో వైసీపీ మూడు, నాలుగు ముక్కలు అయ్యింది. గత రెండు ఎన్నికల్లో రోజాను గెలిపించడానికి కృషి చేసినవారే.. ఇప్పుడు ఆమెపై తిరుగుబాటు చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ సొంత పార్టీ నుంచే రోజాకు బలమైన ప్రత్యర్థులు తయారయ్యారన్నదగి లోకల్ టాక్. రెండోసారి ఎమ్మెల్యే అయ్యాకే అసమ్మతి పెరిగిపోయిందంటున్నారు. నగరి మున్సిపాలిటీలో మంత్రికి వ్యతిరేకంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కేజే శాంతి ఉంటే.. పుత్తూరులో అమ్ములు, నింద్రలో చక్రపాణి రెడ్డి, విజయపురంలో రాజు, వడమాల పేటలో మురళి రెడ్డి సహా ఇతర నేతలు ఉన్నారు. ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో రోజా కుటుంబ సభ్యుల ప్రమేయం పెరిగిపోయిందంటూ స్థానిక నాయకులంతా ఒక్కొక్కరే దూరం అవుతున్నారు. అసమ్మతి నేతలకు ఎవరైనా సహకరిస్తే సస్పెండ్ చేస్తామని పార్టీ నుంచి ప్రకటన వచ్చినా పరిస్థితిలో పెద్దగా మార్పు లేందటున్నారు. సీఎం జగన్ పర్యటనలో కూడా మరోసారి అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. టూర్ సందర్భంగా వైసీపీ నేతలు



భారీగా ఫ్లెక్సీలు కట్టారు. అయితే చాలా వాటిలో రోజా ఫొటో లేదు. నగరి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల ఇన్చార్జ్ లు సీఎంకు స్వాగతం పలుకుతూ పెట్టించిన ఫ్లెక్సీల్లో మంత్రి ఫోటో లేకపోవడంపై నగరిలో హాట్ హాట్ చర్చ జరుగుతోంది. అదే సమయంలో ఆ ఫ్లెక్సీల్లో మరో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫోటోలు ఉండటంతో పుండు మీద కారం చల్లినట్టయిందంటున్నారు. మంత్రి రోజా ఆధ్వర్యంలో సభ జరిగినందున ఐదు మండలాల ఇంఛార్జ్‌లు జన సమీకరణకు దూరంగా ఉన్నారట. దీంతో ఆ విషయంలో కూడా ఆమె తంటాలి పడాల్సి వచ్చిందంటున్నారు. అదంతా ఒక ఎత్తయితే.. తన పర్యటన సందర్భంగానైనా సీఎం జగన్ నగరి వర్గ విభేదాలకు చెక్ పెడతారని ఆశించిన నాయకులకు నిరాశే మిగిలిందట. శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న జగన్.. తొలుత ఈడిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కేజే శాంతితో మాట్లాడి, కలిసి పనిచేయండి అన్నట్టుగా మంత్రి రోజా వైపు చూపించారు.అయితే వారిద్దరూ ముఖాలు కూడా చూసుకోలేదు. సీఎం స్వయంగా వారి చేతులను పట్టుకుని కలిపే ప్రయత్నం చేశారు. కేజే శాంతి తన చేతిని ముందుకు చాచేందుకు ఇష్టపడలేదు. రోజా కూడా అనాసక్తంగా ఉండిపోయారు. జగన్ గట్టిగా లాగి ఇద్దరి చేతుల్నీ బలవంతంగా కలిపినా? రెప్పపాటు కాలంలోనే ఇద్దరూ వెనక్కి లాగేసుకున్నారు. నియోజకవర్గంలో రోజా వ్యతిరేక వర్గం ఎంత గట్టిగా ఉందో ఈ సంఘటన తెలియజేస్తోందంటున్నారు పరిశీలకులు. అసలే గ్రూపుల గోలతో నలిగిపోతున్న పార్టీని అధినేత ఒడ్డున పడేస్తారని భావించిన నగరి కేడర్‌కు ఇది పెద్ద షాక్ అయిందంటున్నారు. అధినేత ముందే నువ్వెంత అంటే నువ్వెంత అనే రేంజ్‌లో వ్యవహారం జరిగిందంటే?ఇప్పుడు ఏ గ్రూప్ వెంట వెళితే ఎవరికి కోపం వస్తుందోనన్న ఆందోళనలో ఉన్నారట కార్యకర్తలు. ఆ ఘటనతో మంత్రి రోజా మాకొద్దని అసమ్మతి నేతలు సీఎం ముందే చెప్పేసినట్టయిందని, ఇక ఈ అసంతృప్తిని గాడిన పెట్టేది ఎవరన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దానికి తోడు తాను వెళ్ళిన కొన్ని చోట్ల జగన్?అభ్యర్థిని ప్రజలకు పరిచయం చేస్తూ గెలిపించాలని కోరుతున్నారు.అలాంటిది నగరిలో ఎక్కడా ఆ తరహా ప్రస్తావన రాకపోవడంతో వ్యతిరేక వర్గం హ్యాపీగా ఉందట. రోజా వర్గంలో మాత్రం ఎందుకు అధినేత అలా సైలెంట్ గా వెళ్ళిపోయారనే ఆందోళన మొదలైందంటున్నారు. రోజాకు అసలు సిసలైన పరీక్షలు ముందు ముందు

# కాంగ్రెస్ లో హిందుత్వ అజెండా....

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:**

సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పావులు కదుపుతోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఢీకొట్టేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో బీజేపీ హిందుత్వ కార్డును ఎదుర్కోవడానికి కాంగ్రెస్ కూడా కాషాయ మార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. కొన్ని పరిణామాలు చూస్తుంటే.. అవుననే అనిపిస్తోంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో యోగి నేతృత్వంలోని బీజేపీని ఎదుర్కొనేందుకు.. అక్కడి కాంగ్రెస్ నేతలు హిందుత్వ మార్గాన్నే అనుసరిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా అజయ్ రాయ్ నియమితులయ్యారు. ఆగస్టు 24న రాష్ట్ర అధ్యక్షుడిగా అజయ్ రాయ్ బాధ్యతలు స్వీకరించారు. లక్నోలోని యూపిఎస్సీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించేముందు కాంగ్రెస్ పార్టీ గంగా హారతితో పాటు వేద శ్లోకాలు పఠించడం, పూజలు చేశారు. దానికి ముందు దేవుడి అనుగ్రహం కోసం కాశీ విశ్వనాథ ఆలయాన్ని సైతం అజయ్ రాయ్ సందర్శించారు.ఈ పరిణామాలన్ని చూస్తుంటే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగే వ్యూహాత్మక ఎత్తుగడగా రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. హిందుత్వ ఎజెండాతో తిరుగులేని రాజకీయ పార్టీగా అవతరించిన బీజేపీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ కూడా అదే బాటలో పయనిస్తుందన్న అభిప్రాయాలు కూడా లేకపోలేదు.. అంతకుముందు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా పలు ఆలయాలను సందర్శించిన సమయంలో కూడా ఇలాంటి వార్తలే తెరపైకి వచ్చాయి. ఇటీవల కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా రాహుల్ పలు ఆలయాలను సందర్శించారు. ప్రస్తుతం యూపీ కాంగ్రెస్ అవలంభిస్తున్న పరిణామాలపై బీజేపీ స్పందించింది. ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ తమకు కూడా హిందూ పూర్వాపరాలు ఉన్నాయని నొక్కిచెప్పడానికి ప్రయత్నిస్తుందంటూ బిజెపి నేతలు అభిప్రాయపడుతున్నారు.రాజకీయ విశ్లేషకులు కూడా ఇది ఎన్నికల స్టంట్ గానే భావిస్తున్నారు. కాంగ్రెస్ తరచుగా మైనారిటీల పట్ల మృదువుగా వ్యవహరిస్తోందన్న బీజేపీ ఆరోపణలతో.. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకిగా గుర్తింపు పొందిందని, అందువల్ల కాంగ్రెస్ తన ప్రతికూల ఇమేజ్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తుందని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ, రాజకీయ వ్యాఖ్యాత ప్రొఫెసర్ సుశీల్ పాండే.. ఓ న్యూస్ ఛానెల్ తో పేర్కొన్నారు.ఈ చర్యను రాజకీయాల కోణంలో చూడకూడదని కాంగ్రెస్ నేతలు సహజంగానే సమర్థించుకుంటున్నారు. ఈ సంఘటనలు భారతదేశంలోని జీవన విధానాన్ని తెలియజేస్తున్నాయి. రాష్ట్ర అధ్యక్షుడు కాశీ విశ్వనాథుని భక్తుడు, దేవుడి ఆశీర్వాదం తీసుకోవడం అతని జీవితంలో ఒక భాగం.. ఇక్కడ రాజకీయాలు తగదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు అభిప్రాయపడ్డారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ, ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ హిందుత్వ ఎజెండానే ప్రధాన కారణంగా ఉంటుందని రాజకీయ వర్గాలు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం, జ్ఞానవాపి కాంప్లెక్స్ సర్వే, మధుర కేసులో రాబోయే పరిణామాలపై బీజేపీ తనకు అనుకూలంగా మార్చుకోవడానికి సిద్ధంగా ఉంది . 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో హిందుత్వ ఎజెండాలో ఇవి కీలకమైన అంశాలంటూ కొత్తగా నియమితులైన కాంగ్రెస్ అధికార ప్రతినిధి అన్నారు.త్వరలో ఎన్నికలు జరిగే మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటిదే కనిపిస్తోంది. తరచుగా ఆలయాలను సందర్శించే కాంగ్రెస్ నేత, మాజీ సీఎం కమల్‌నాథ్ ఇటీవల చింద్వారాలో ప్రముఖ సీర్ బాబా బాగేశ్వర్‌కు ఆతిథ్యం ఇచ్చారని.. కాంగ్రెస్ హిందుత్వ ఎజెండాలో పయనిస్తుందన్న దానికి ఇది కూడా ఒక ఉదాహరణగా పలువురు పేర్కొంటున్నారు.ఈ ఏడాది చివరి నాటికి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాజస్థాన్, మిజొరాం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో కాంగ్రెస్ కూడా రూటు మార్చి.. గెలుపు వ్యూహంతో ముందుకు సాగుతోందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# ఎటూ తేల్చుకోలేకపోతున్న షర్మిళ

**హైదరాబాద్, ఆగస్టు 31:**

తెలంగాణలో పార్టీ పెట్టి మూడు వేల కిలోమటీర్లకుపైగా పాదయాత్ర చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిల రాజకీయంగా క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. పార్టీని ఓ మాదిరిగా నిర్మించుకోలేకపోయారు. కనీసం తాను పోటీ చేయాలనుకున్న సీటులోనూ ప్రభావం చూపలేకపోయారు. అంతే కాదు.. చివరికి పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడానికి ప్రయత్నించి విఫలమవుతున్నారు. కాంగ్రెస్ చర్చలు జరిపిన తన డిమాండ్లను కనీసం పట్టించుకోలేదు. ఏ సమాదానమూ చెప్పలేదు. దీంతో షర్మిల అత్యంత కీలక సమయంలో సైలెంట్ అయిపోయారు. కేవలం ట్వీట్లకే పరిమితమవుతున్నారు. వైఎస్ కుటుంబంతో దగ్గర సంబంధాలు ఉన్న కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సాయంతో షర్మిల కాంగ్రెస్ చెంతకు చేరాలనుకున్నారు. మొదట పొత్తుల కోసం ప్రయత్నించారో లేకపోతే విలీనం కోసం ప్రయత్నించారో స్పష్టత లేదు కానీ.. చివరికి.. విలీనమేనన్న ప్రచారం జోరుగా సాగుతోంది. షర్మిల ఏ విషయం బహిరంగంగా చెప్పనప్పటికీ రాహుల్ గాంధీని అభినందిస్తూ ట్వీట్లు పెట్టారు. కాంగ్రెస్ పార్టీని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే పార్టీ విలీనానికి కొన్ని షరతులు పెట్టారని వాటి విషయంలో క్లారిటీ లేకపోడంతో అటు షర్మిల, ఇటు కాంగ్రెస్ కూడా సైలెంట్ గా ఉన్నాయని చెబుతున్నారు. ఏపీలో రాజకీయాలు చేయాలని హైకమాండ్, తెలంగాణలోనే ఉంటానని షర్మిల పట్టుబడుతూండటంతో చర్చలు కొలిక్కి రాలేదంటున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు షర్మిల పార్టీ విలీనానికి వ్యతిరేకంగా ఉన్నారు. ఆమె తెలంగాణలో కనీస ప్రభావం చూపే అవకాశం లేదని నివేదికలను హైకమాండ్ ముందు పెడుతున్నారు. కానీ పార్టీలో విలీనం



అయితే.. షర్మిల కాంగ్రెస్ నేతగా గుర్తింపు పొందిన తర్వాత... అది మైనస్ అవుతుందని అంటున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకిగా సమాజం భావిస్తుందని... అది ఓటర్ల సెంటిమెంట్ పై ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. అందుకే.. షర్మిలకు ఏపీలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా ఇవ్వకూడదని అంటున్నారు. మొన్నటిదాకా పాలేరు లేదా సికింద్రాబాద్ నుంచి పోటీ చేయమని ఆఫర్ ఇచ్చారని చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు మాత్రం.. స్పందన లేదు. వ్యయప్రయాసలకు ఓర్చి షర్మిల పాదయాత్ర చేశారు. మొదట్లో ఎవరూ పట్టించుకోకపోయినా తర్వాత వివాదాస్పద వ్యాఖ్యల ద్వారా అటెన్షన్ సాధించారు. ఆమెపై ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాడి జరగడం.. తర్వాత హైదరాబాద్‌లో హైడ్రామాతో షర్మిల పార్టీకి కూడా హైప్ వచ్చింది. తర్వాత పాలేరులో పోటీ చేస్తానని ప్రకటించారు. కానీ అక్కడ కూడా పూర్తి స్థాయిలో గ్రౌండ్ వర్క్ చేయలేకపోయారు. ఇప్పుడు షర్మిల అసలు పోటీ చేస్తారా లేదా అన్న సందేహాలు వస్తున్నాయి. షర్మిల పార్టీలో నెంబర్ టు ఎవరూ లేరు. కనీసం ఓ మాదిరి ప్రజాబలం ఉన్న నేత కూడా ఎవరూ లేదు., ఎలా చూసినా షర్మిల తన పార్టీ ముద్రను బలంగా వేయలేకపోయారు. వలీనం చర్చలతో.. రాజకీయంగా మరింత నష్టపోయారన్న వాదన వినిపిస్తోంది.

# ఒక్కో స్థానానికి 20 మంది దరఖాస్తులు

**హైదరాబాద్, ఆగస్టు 31:**

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. కర్ణాటక ఎన్నికల్లో విజయంతో తెలంగాణ కాంగ్రెస్ లోనూ జోష్ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు నేతలు ఆసక్తి చూపుతున్నారు. ఒక అసెంబ్లీ సీటు కోసం 20 నుంచి 30 మంది పోటీ పడుతున్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉంటే...ఏకంగా 1035 దరఖాస్తులు వచ్చాయ్. కొడంగల్ కు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, జగిత్యాల నియోజకవర్గానికి జీవన్ రెడ్డి మాత్రమే దరఖాస్తు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇల్లందు సీటుకు...ఏకంగా 31 మంది పోటీ పడుతున్నారు. రాష్ట్రం మొత్తానికి 1025 దరఖాస్తులు వస్తే...ఇందులో గ్రేటర్ పరిధిలోని సీట్ల నుంచి పోటీ చేసేందుకు 263 మంది పోటీ పడుతున్నారు. రెండు జిల్లాల్లోని 29 అసెంబ్లీ స్థానాలకు...ఊహించని విధంగా పోటీ ఏర్పడింది. తమకు అసెంబ్లీ సీటు కేటాయించాలంలూ...ఏకంగా 263 మంది టికెట్ అప్లికేషన్ పెట్టుకున్నారు. హస్తం పార్టీ తరపున కంటోన్మెంట్ సీటు కోసం 21 మంది పోటీ పడుతున్నారు. కూకట్‌పల్లి, సికింద్రాబాద్ అసెంబ్లీ స్థానాలకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఈ రెండు చోట్ల నుంచి 16 మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం అసెంబ్లీ సీట్లలో నాలుగో వంతు గ్రేటర్ పరిధిలోనే ఉన్నాయ్. ఈ కారణంగా ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగేందుకు నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. గోషామహల్ నియోజకవర్గానికి 15, శేరిలింగంపల్లి, చేవెళ్ల స్థానాలకు 14 మంది చొప్పున పోటీ పడుతున్నారు. కుత్బుల్లాపూర్‌కు 12. రాజేంద్రనగర్‌కు 11 , యాకుత్‌పురా, ఎల్‌బీనగర్ స్థానాలకు 10 చొప్పున దరఖాస్తులు వచ్చాయ్. ఇబ్రహీంపట్నం, ఖైరతాబాద్ స్థానాలకు 9 మంది, మహేశ్వరం, సనత్‌నగర్, ముషీరాబాద్‌లకు 8 మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నారు. మలక్‌పేట, కార్వాన్ స్థానాలకు ఏడుగురు చొప్పున, జూబ్లీహిల్స్, మేడ్చల్, ఉప్పల్, అంబర్‌పేట స్థానాలకు ఆరుగురు చొప్పున అభ్యర్థులు ఫోటీ పడుతున్నారు. చార్మినార్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా స్థానాలకు ఐదుగురేసి...ముగ్గురు చొప్పున మల్కాజిగిరి, పరిగి సీట్లకు దరఖాస్తులు పెట్టారు. మరోవైపు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అభ్యర్థుల జాబితా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. 13 నియోజకవర్గాలకు 85 మంది దరఖాస్తు చేసుకున్నారు. కరీంనగర్‌కు 15 దరఖాస్తులు వచ్చాయ్. జగిత్యాల స్థానానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. హుజూరాబాద్, కోరుట్లకు 13 చొప్పున, చొప్పదండి, ధర్మపురి 7 చొప్పున, హుస్నాబాద్, రామగుండం స్థానాలకు ఆరుగురు చొప్పున పోటీ పడుతున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులపై నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ సర్వేలు చేయిస్తోంది. సర్వేల ఆధారంగా అభ్యర్థులకు టికెట్లు కేటాయించే అవకాశం ఉంది. సెప్టెంబరులో 40 నుంచి 50 మంది అభ్యర్థులతో తొలిజాబితాను రిలీజ్ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. సెప్టెంబరు 2న కాంగ్రెస్ పార్టీ పీఈసీ సమావేశం జరగనుంది. ఈ సమావేశం తర్వాత....స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థుల ఎంపికపై సమావేశం కానుంది. డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలను సేకరించనుంది. ప్రతి పార్లమెంట్ స్థానంలో రెండు సీట్లను...బీసీలకు కేటాయించేలా హస్తం పార్టీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మరోవైపు కమ్యూనిస్టులతోనూ... పొత్తులపై చర్చించనుంది. ఒక వేళ పొత్తులు కుదిరితే...2004 తర్వాత కాంగ్రెస్, వామపక్షాలు కలిసి పని చేయనున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కొత్తపేట**

కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం జొన్నాడ సెంటర్ వద్ద 216వ నెంబరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వారి తెలిపిన వివరాలు ప్రకారం తూర్పుగోదావరి జిల్లా కడియం గ్రామానికి చెందిన శెట్టి వెంకట పవన్ కుమార్ (18) తన స్నేహితునితో కలిసి రావులపాలెం వైపు నుండి రాజమండ్రి వైపు ద్విచక్ర వాహనంపై వెళుచుండగా జొన్నాడ వద్ద జరుగుతున్న ఫ్లై ఓవర్ పనుల వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో ద్విచక్రవాహనం పై ఉన్న పవన్ కుమార్ ను అదే మార్గంలో వెళుతున్న ట్యాంకర్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా హైవే పెట్రోలింగ్ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి ఆలమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కోడి కత్తి కధ, స్క్రీన్ ప్లే అంతా బొత్సేనా...

**విజయనగరం, ఆగస్టు 31:**

పట్నం విమానాశ్రయంలో జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడికి వాడిన కోడికత్తిని సమకూర్చింది మంత్రి బొత్స మేనల్లుడేనని నిందితుడి తరపు న్యాయవాది ఆరోపించడం కలకలం రేపింది. విశాఖ ఎయిర్‌పోర్టులో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్‌పై జరిగిన దాడికి వాడిన కోడికత్తిని సమకూర్చింది మంత్రి బొత్స మేనల్లుడేనని కోడికత్తి కేసు నిందితుడు శ్రీనావాసరావు తరపు న్యాయవాది ఆరోపించారు. ఈ కేసులో సాక్షిగా ఉన్న ఎయిర్‌పోర్ట్ భద్రతా అధికారి దినేష్‌కుమార్‌కు బొత్స మేనల్లుడే కత్తిని అందించారని చెప్పారు. ఈకేసులో విచారణకు హాజరైతే వాస్తవాలు వెల్లడవుతాయనే సిఎం జగన్ ఎన్ఐఏ కోర్టుకు రావడం లేదన్నారు.విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన కోడికత్తి దాడి సంఘటనకు మంత్రి బొత్స సత్య నారాయణ మేనల్లుడు, విజయనగరం జిల్లా వైసీపీ అధ్యక్షుడు, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కారణమని లాయర్ సలీం పేర్కొన్నారు. సంఘటన జరిగిన రోజు కోడికత్తిని తీసుకొచ్చి కేసులో సాక్షిగా ఉన్న సిఐఎస్ఎఫ్ అధికారి దినేష్‌కుమార్‌కు ఆయనే ఇచ్చారని చెప్పారు.ఆ తర్వాత నేరాన్ని జనపల్లి శ్రీనుపై నెట్టారని సలీం ఆరోపించారు. జగన్ విచారణకు హాజరైతే వాస్తవాలు బయటకు వస్తాయనే భయంతోనే కోర్టుకు రావడం లేదన్నారు. జగన్‌పై దాడి కేసులో కుట్ర, రాజకీయ కోణమే ఉందని న్యాయవాది సలీం ఆరోపించారు.విజయవాడ నుంచి బదిలీ అయిన తర్వాత తొలిసారి కోడికత్తి కేసుపై విశాఖ ఎన్ఐఏ న్యాయస్థానంలో మంగళవారం విచారణ జరిగింది. రాజకీయాల కోసమే కేసును వాయిదాలు వేస్తూ సాగదీస్తున్నారని విమర్శించారు. కేసు విచారణ వేగంగా జరగడానికి 'రావాలి జగన్.. చెప్పాలి వాదన.. ఇవ్వాలి ఎన్‌వోసీ.. అనేది తమ వాదన అన్నారు. దాడి కేసులో కుట్ర కోణం లేదని ఇప్పటికే ఎన్ఐఏ తేల్చిందన్నారుజగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు విశాఖ విమానాశ్రయంలో జరిగిన దాడిపై కేసు విచారణ ఇన్నాళ్లు విజయవాడ ఎన్ఐఏ కోర్టులో సాగింది. కొత్త కోర్టు ఏర్పాటైన నేపథ్యంలో విచారణను విశాఖకు బదిలీ చేయడంతో తొలిసారి విచారణ జరిగింది. వాదనల అనంతరం విచారణ సెప్టెంబరు 6కు వాయిదా పడింది. ఇప్పటివరకు విజయవాడ కోర్టులో సమర్పించిన రికార్డులను పరిశీలించి విచారణ ముందుకు తీసుకెళ్లడానికి సెప్టెంబరు 18 వరకు గడువునివ్వాలని ప్రభుత్వం తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిద్ధిరాములు న్యాయస్థానాన్ని కోరారు.పరిశీలనకు అంత సమయం అవసరం లేదంటూ సెప్టెంబరు 6కు న్యాయమూర్తి మురళీకృష్ణ వాయిదా వేశారు. తదుపరి విచారణలో నిందితుడు పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై వాదనలు వినే అవకాశాలున్నాయి. మరోవైపు కోడికత్తి కేసులో విచారణకు సిఎం రావాలంటూ దళిత సంఘాలు ఆందోళనకు పిలుపునివ్వడంతో పోలీసులు వారిని గృహ నిర్బంధించారు. ధర్నాకు పోలీసులు ఇచ్చిన అనుమతి రద్దు చేసి దళిత సంఘాల నాయకులను గృహ నిర్బంధం చేశారు.దీనిపై వివిధ దళితసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

# తుమ్మల దారెటు...

**ఖమ్మం, ఆగస్టు 31,:**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తుమ్మల నాగేశ్వరరావు పార్టీ మారనున్నారా.. అనుచరులతో మంతనాలు జరపడం వెనుక ఉద్దేశ్యమేంటి.. బీఆర్ఎస్ టిక్కెట్ రాదని కన్ఫామ్ చేసుకున్నారా..? అందుకే మరో పార్టీ వైపు అడుగులు వేస్తున్నారా..? తుమ్మల వర్గీయులు, అనుచరులు నిర్వహిస్తున్న సమావేశాలు.. వాళ్ల వ్యక్తపరుస్తున్న అభిప్రాయాలు.. తుమ్మలను పార్టీ మారమంటున్నాయా..? అంటే, అవునంటున్నాయి జరుగుతున్న పరిణామాలు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గండుగులపల్లిలోని నివాసంలో తుమ్మల నాగేశ్వరరావును పలువురు నాయకులు కలిశారు. ఈ భేటీలో పాలేరు నియోజకవర్గానికి చెందిన కీలక నాయకులు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పార్టీ మారాలని, ఎన్నికల్లో నిలబడాలని నేతలు తుమ్మలను కోరారు. చివరకు మళ్లీ ప్రయత్నించాలని.. బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారైనా పోటీ చేయాలంటూ సూచించారు. తుమ్మల నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించారు. అయితే, సీఎం కేసీఆర్ ప్రకటించిన జాబితాలో ఆయన పేరు లేదు. 2018లో కాంగ్రెస్ లో గెలుపొంది.. బీఆర్ఎస్ లో చేరిన కందాళ ఉపేందర్ రెడ్డికే కేసీఆర్ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దీంతో అసంతృప్తికి గురైన తుమ్మల నాగేశ్వరరావు.. ఎన్నికల్లో పోటీ చేయడం పక్కా అని ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. అయితే ఏ పార్టీ నుంచి అన్నది మాత్రం వెల్లడించలేదు. దీంతో పార్టీ మార్పుపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆయన అనుచరులు మాత్రం కాంగ్రెస్ లో చేరాలంటూ పట్టుబడుతున్నట్లు సమాచారం.. అయితే, తుమ్మల నాగేశ్వర రావు త్వరలోనే దీనిపై క్లారిటీ ఇస్తారని తెలుస్తోంది. అందుకే తుమ్మల అనుచరులతో మంతనాలు జరుపుతు న్నట్లు తెలుస్తోంది.టికెట్ రాలేదన్న కారణంతో అసంతృప్తితో ఉన్న తుమ్మల నాగేశ్వరరావును ఎంపీ నామా నాగేశ్వర రావుతో అధిష్టానం బుజ్జగింపులకు ప్రయత్నించింది. అయినప్ప టికీ.. తుమ్మల ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టంచేసినట్లు సమాచారంవచ్చే ఎన్నికల్లో పోటీ ఖాయమంటున్న తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్ విషయంలో సైలెంట్ గా ఉన్నారు. ఎలాంటి విమర్శలు చేయడం లేదు. తుమ్మలను కలిసేందుకు గండుగలపల్లిలోని ఆయన ఆయన ఇంటికి నాయకులు పెద్ద ఎత్తున క్యూ కడుతున్నారు. తుమ్మల తీసుకునే రాజకీయ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని హామీ ఇస్తున్నారు. పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని వారంతా కోరుతున్నారు. అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కూడా తుమ్మలను కలిశారు. తుమ్మలకు రాజ్యసభ సీటుగానీ, ఎమ్మెల్సీ అవకాశంగానీ ఇస్తామని బీఆర్ఎస్ పెద్దలు బుజ్జగిస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. అయితే ఇదంతా నిజం కాదని, ఈ ప్రచారం బీఆర్ఎస్ గేమ్ ప్లాన్‌లో భాగమని తుమ్మల వర్గీయులు కొట్టి పారేస్తున్నారు. తుమ్మల బీఆర్ఎస్‌లో కొనసాగే ఆలోచనతో లేదంటున్నారు. బీఆర్ఎస్ కూడా తుమ్మల పార్టీ మారితే జరిగే నష్టంపై అంచనాలు వేస్తున్నదే తప్ప ఆయనతో మాట్లాడేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు కనిపించడం లేదని అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్?ఒక్క సీటే గెలిచిందని, ఇప్పుడు అంతకు మించిన నష్టం ఏమీ ఉండదని కేసీఆర్?భావిస్తున్నట్టు చర్చ సాగుతోంది. భద్రాద్రి జిల్లా ఎమ్మెల్యేలను.. అభ్యర్థులను కేసీఆర్ సమావేశానికి పిలిచారు కానీ.. తుమ్మలను పరిగణనలోకి తీసుకోలేదని అంటున్నారు. తుమ్మల బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం లాంఛనమేనని ఆయన అనుచరులు అంటున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే వచ్చే నెల మొదటి వారంలో తుమ్మలను పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తారని తెలుస్తోంది. తర్వాత ఢిల్లీ పెద్దల సమక్షంలో చేరిక ఉంటుందని చెప్తున్నారు. తాను పాలేరు నుంచే పోటీ చేస్తానని తుమ్మల చెబుతూ వస్తున్నారు. బీఆర్ఎస్ లిస్ట్? ప్రకటించిన తర్వాత కూడా ఆయన అదే మాటపై ఉన్నారు. అయితే కాంగ్రెస్‌లో చేరితే ఖమ్మం నుంచి పోటీ చేయాలని ఆ పార్టీ ముఖ్య నేతలు ఆయనకు సూచించనున్నట్టు తెలుస్తున్నది. పాలేరు నుంచి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బరిలోకి దింపాలని భావిస్తున్నారు.

# మరో మలుపు తిరిగిన దీప్తి మృతి కేసు

**కరీంనగర్, ఆగస్టు 31:**

జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ బంక దీప్తి మృతి కేసు మరో మలుపు తిరిగింది. దీప్తి సోదరి చందన పేరుతో ఓ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాను అక్కను చంపలేదంటూ చందన తన సోదరుడు సాయికి ఆ వాయిస్ మెసేజ్ పంపినట్లుగా ఉన్న ఒక ఆడియో క్లిప్ బయటకు వచ్చింది. అందులో.. 'నేను ఇంట్లోంచి వెళ్లిపోదాం అనుకున్నాను.. అది నిజం. అక్కకి చెప్పి వెళ్లిపోదాం అనుకున్నా.. కానీ అప్పటికే అక్క సోఫాలో పడుకుంది. రెండుసార్లు లేపాను. సరే పడుకుందని డిస్టర్బ్ చేయొద్దని వెళ్లిపోయా. ఛాన్స్ దొరికిందని వెళ్లిపోయాను.. అంతే తప్ప నా తప్పేం లేదు సాయి. నాకు అక్కను చంపే ఉద్దేశం లేదు. నన్ను నమ్ము సాయి. నా తప్పేం లేదు.. ప్లీజ్ నమ్మురా' అంటూ చందన మాట్లాడినట్లు ఆడియోలో ఉంది.మృతురాలు దీప్తి ఒంటిపై గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీనితో దీనిని హత్యగానే పోలీసులు భావిస్తున్నారు. దీనికి తోడు కిచెన్?లో వోడ్కా, బ్రీజర్ బాటిళ్లు, వెనిగర్, నిమ్మకాయలు ఉండటమే కాకుండా ఇంట్లోని రూ.కోటి విలువ గల బంగారం మాయమైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీప్తిసోదరి చందన దొరికితేనే ఈ కేసు చిక్కుముడి వీడుతుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. కేసు దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా చందన, ఆమె ప్రియుడు నిజామాబాద్ వైపు వెళ్లే బస్సు ఎక్కినట్లు గుర్తించారు. వారి కోసం రెండు బృందాలను పోలీసులు రంగంలోకి దించారు. ఏపీకి చెందిన బంక శ్రీనివాస్ రెడ్డి, మాధవి దంపతులు. వీరు 25 ఏళ్ల క్రితమే కోరుట్లకు వచ్చి భీముని దుబ్బలో స్థిరపడ్డారు. ఇటుక బట్టీ వ్యాపారం చేసుకునే శ్రీనివాసరెడ్డి కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుమారుడు బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఇంజినీర్. పెద్ద కూతురు 24 ఏళ్ల దీప్తి పుణెలోని ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. అలాగే చిన్న కూతురు చందన ఇటీవలే బీటెక్ పూర్తి చేసింది.సోమవారం రోజు ఉదయం శ్రీనివాస్ రెడ్డి, మాధవి హైదరాబాద్ లోని బంధువుల గృహ ప్రవేశం కార్యక్రమానికి వెళ్లగా... దీప్తి, చందన మాత్రమే ఇంట్లో ఉన్నారు. రాత్రి 10 గంటల వరకు అక్కాచెల్లెల్లు ఇద్దరూ ఫోన్ లో మాట్లాడినట్లు సమాచారం. మంగళవారం ఉదయం శ్రీనివాస్ రెడ్డి తన కూతుర్లతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. పెద్ద కూతురు దీప్తి ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీంతో చిన్న కూతురు చందన ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. రెండు మూడు సార్లు ఫోన్ చేసిన ఆయన.. ఎవరూ స్పందించకపోవడంతో భయపడ పోయారు. పక్కింటి వాళ్లకు ఫోన్ చేసి తమ ఇంట్లోకి వెళ్లి చూడాలని చెప్పారు. దీంతో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పక్కింటి మహిళ.. శ్రీనివాస్ ఇంట్లోకి వెళ్లింది. తలుపులు బయట నుంచి గొళ్లెం పెట్టి ఉండగా పిలిస్తే ఎవరూ పలకలేదు. దీంతో తలుపు గొళ్లెం తీసి లోపలికి వెళ్లి చూడగా... పెద్ద కూతురు దీప్తి సోఫాలో పడిపోయి ఉంది. అది చూసి భయపడిన మహిళ స్థానికులను పిలిచింది. చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని చూడగా అప్పటికే దీప్తి చనిపోయినట్లు గుర్తించారు. ఇదే విషయాన్ని మృతురాలి తండ్రి శ్రీనివాస్ తోపాటు పోలీసులకు తెలిపారు. మెట్ పల్లి డీఎస్పీ వంగ రవీందర్ రెడ్డి, సీఐ లక్ష్మి నారాయణ, ఎస్సై కిరణ్, చిరంజీవి హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈక్రమంలోనే పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. వంటగదిలో వోడ్కా, బ్రీజర్, వెనిగర్, నిమ్మకాయలు ఉన్నట్లు తెలిపారు. అయితే అక్కాచెల్లెల్లు అర్ధరాత్రి మద్యం సేవించి ఉంటారేమో అని పోలీసులు భావిస్తున్నారు.

# క్రాస్ రోడ్స్ లో కమ్యూనిస్టులు

**నల్గొండ, ఆగస్టు 31:**

సీఎం కేసీఆర్ హ్యాండివ్వడంతో కమ్యూనిస్టు పార్టీలో క్రాస్ రోడ్డులో నిలబడ్డాయి. కొత్త పొత్తుల కోసం చూస్తున్న కామ్రేడ్లు కాంగ్రెస్ కు దగ్గరవుతున్నారని సమాచారం.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతారని భావించిన ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు క్రాస్ రోడ్స్‌లో నిలబడ్డాయి. మునుగోడు ఉపఎన్నికల సమయంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఎదుర్కొనే వ్యూహంతో చేతులు కలిపిన బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీల స్నేహం మూణ్నాళ్ల ముచ్చటగానే ముగిసింది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ తమ గెలుపు గుర్రాలను ప్రకటించడం కమ్యూనిస్టులకు మింగుడుపడడం లేదు. ఇప్పటికిప్పుడు ఆ పార్టీలు కొత్త స్నేహితులను వెదుక్కోవాల్సిన అనివార్య పరిస్థితులలో కూరుకుపోయాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం ఇరుపార్టీలు కలిసి ఒంటరిగా బరిలోకి దిగాలా? లేదా ఏదైనా పార్టీతో జత కట్టాలా అన్న మీమాంసలో ఉన్నాయి.సీపీఐ, సీపీఎం కలిసే ఎన్నికలకు వెళతామని ప్రకటించిన మరునాడే సీపీఐ కాంగ్రెస్ వైపు అడుగులు వేయడం మొదలుపెట్టింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. సీపీఐకి కాంగ్రెస్‌తో సూత్రపాయమైన పొత్తు కుదిరిందని తెలుస్తోంది. 2014 ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, సీపీఐ పొత్తు పెట్టుకొని పోటీచేశాయి. ఆ ఎన్నికల్లో సీపీఐ నల్లగొండ జిల్లాలో దేవరకొండ స్థానాన్ని గెలుచుకోగలిగింది. నిజంగానే కాంగ్రెస్ తో పొత్తు ఖరారయ్యే పక్షంలో సీపీఐకి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం స్థానాన్ని కేటాయిస్తారని సమాచారం. ఇక్కడి నుంచి ఆ పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటీ చేసే అవకాశం ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన వనమా వెంకటేశ్వరరావు ఆ తర్వాత బీఆర్ఎస్ లో చేరారు. ఇప్పుడు ఆయనకు బీఆర్ఎస్ టికెట్ కూడా ఇచ్చింది. కాంగ్రెస్ నుంచి ఇటీవలే పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్తగూడెం నుంచి పోటీ చేస్తారని భావించినా.. ఈ స్థానాన్ని సీపీఐకి కేటాయిస్తారని తెలుస్తోంది. ఇవే కాకుండా సీపీఐ ఇంకా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు స్థానాలను కూడా కోరే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో పై నియోజకవర్గాలలో సీపీఐ ప్రాతినిధ్యం వహించింది.మరో కమ్యూనిస్టు పార్టీ సీపీఎం, కాంగ్రెస్ తో జత కలుస్తుందా? ఒంటరి పోరాటం చేస్తుందా? అన్న అంశంలో ఇంకా స్పష్టత రాలేదని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. 2018 ఎన్నికల్లో బీఎల్ఎఫ్ ప్రయోగంతో సీపీఎం చేతులు కాల్చుకుంది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోటీ చేస్తామని ప్రకటించిన తర్వాత సీపీఐ కాంగ్రెస్ తో పొత్తుకు వెళు తోందన్న వార్తలపై సీపీఎం నేతలు వ్యాఖ్యానించడానికి సుముఖంగా లేరు. ఒక వేళ అనివార్య పరిస్థితుల్లో సీపీఎం కూడా కాంగ్రెస్ తో జతకూడే పక్షంలో నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడెం, ఖమ్మం జిల్లాలోని పాలేరు స్థానాలను కోరే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మిర్యాలగూడెం నుంచి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పాలేరు నుంచి సీపీఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పోటీ చేయాలని భావిస్తున్నారని పార్టీ వర్గాల సమాచారం. కానీ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నేతలకే సరిపడా జనరల్ స్థానాలు లేని కారణంగా ఇది సాధ్యపడుతుందా అన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. పొత్తుల వ్యవహారం ఓ కొలిక్కి రాకుంటే కమ్యూనిస్టులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# రెండు టిక్కెట్ల పంచాయితీ తీరేనా

**హైదరాబాద్, ఆగస్టు 31:**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సీట్ల కసరత్తు ప్రారంభం కావడంతో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి. బహిరంగంగా ఇంకా పెద్ద పెద్ద ఘటనలేమీ జరగలేదు కానీ అంతర్గతంగా మాత్రం.. ఆ పార్టీలోని అంతర్గత ప్రజాస్వామ్యం వెల్లువెత్తుతోంది. పార్టీ తరపున అభ్యర్థుల్ని ఖరారు చేసేందుకు ఏర్పాటు చేసిన మొదటి సమావేశంలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సెగలు రేపింది. ఇందులో ప్రధానమైన సమస్య కుటుంబానికి ఒకే టిక్కెట్ ఇస్తారా రెండు టిక్కెట్లు ఇస్తారా అన్నదే. కొంత మంది కీలక నేతలు తమ కుటుంబాలకు రెండు టిక్కెట్లు కోరుతున్నారు. దరఖాస్తులు చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ లో ఇప్పటికే ఒక కుటుంబానికి ఒకే టిక్కెట్ అన్న షరతు ఉంది. దీంతో తమ స్థాయిలో తాము ఒత్తిడి తెచ్చేందుకు ఆయా నేతలంతా రెడీ అయ్యారు. అందుకే తొలి సమావేశమే వేదిక అయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తనకు, తన భార్య పద్మావతికి టిక్కెట్లు ఇవ్వాలని మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఉత్తమ్ పద్మావతి కోదాడ మాజీ ఎమ్మెల్యే. అక్కడ్నుంచి మళ్లీ తాను పోటీ చేస్తానని టిక్కెట్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఇక హుజూర్ నగర్ నుంచి తాను మళ్లీ పోటీ చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. సీనియర్ నేత జానారెడ్డి టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకోలేదు కానీ ఆయన ఇద్దరు కుమారులు ఒకరు మిర్యాలగూడ, మరొకకరు నాగార్జున సాగర్ టిక్కెట్ కావాలని కోరుకంటున్నారు. వీరు పార్టీలో చాలా సీనియర్ నేతలు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇతర జిల్లాల సీనియర్ల డిమాండ్ కూడా రెండు టిక్కెట్ల దగ్గర ఉంది. మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ .. తనతో పాటు తన కుమార్తెకూ సీటు అడుగుతున్నారు. బలరాం నాయక్ తన కుమారుడికి టిక్కెట్ అడుగుతున్నారు. దరఖాస్తు కూడా చేశారు. ఇక తెలంగాణ కాంగ్రెస్ లో బలమైన నేతగా ఉన్న సీతక్క కూడా తన కుమారుడికి సీటు అడుగుతున్నారు. ఆమె కుమారుడు సూర్యం ఇప్పటికే చురుకుగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. కొండా సురేఖ కూడా ఈ సారి వరంగల్ తోపాటు.. పాలకుర్తి కూడా తన కుటుంబానికి కేటాయించాలని దరఖాస్తు చేశారు. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కూడా అదే కోరుతున్నారు. విచిత్రం ఏమిటంటే.. తెలంగాణ కాంగ్రెస్ లో సీనియర్ నేతలే కాదు.. పార్టీలో ఇంకా చేరని వారు కూడా రెండు టిక్కెట్లు డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖా నాయక్ తో పాటు ఆమె భర్త శ్యాంనాయక్ కూడా టిక్కెట్ అడుగుతున్నారు. ఇద్దరిలో ఒకరికి కాదు..ఇద్దరికీ ఇవ్వాలంటున్నారు. ఇక ఇంకా పార్టీలో చేరని.. చేరుతారో లేదో తెలియని మైనంపల్లి హన్మంతరావు ప్రధాన డిమాండ్ కూడా అదే. ఆయనతో పాటు ఆయన కుమారుడికి మెదక్ టిక్కెట్ కేటాయించాల్సి ఉంటుంది. లేకపోతే ఆయన పార్టీలో చేరే అవకాశం ఉండదు.కాంగ్రెస్ పార్టీ గతంలో ఉదయ్ పూర్ లో నిర్వహించిన ప్లీనరీలో ఒక కుటుంబానికి ఒక్క టిక్కెటే కేటాయించాలని తీర్మానించారు. ఇప్పుడు ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబానికి ఒక్కటే కేటాయించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఒక్కటే కేటాయిస్తే.. కొంత మంది నేతలు అలగడం ఖాయం. ఇప్పుడు హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందనేది కీలకంగా మారింది

# జగన్ పాలనలో ఆర్భాటంతప్ప అభివృద్ధి శూన్యం" ..!

**బద్వేలు**

భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో జరుగుతున్న బస్సు యాత్ర గురువారం బద్వేల్ కు చేరుకుంది. స్థానిక సిపిఐ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటం తప్ప పేదల అభివృద్ధి శూన్యమని రాష్ట్ర ఆర్థిక స్థితి దివాలా తీసిందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. బస్సు యాత్ర విశాఖపట్నంలో ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు అనేక ప్రాంతాల్లో ప్రజలతో కలిసి సభలు సమావేశాలు నిర్వహిస్తున్నామని ఎక్కడ చూసినా ప్రభుత్వం పై వ్యతిరేకత తప్ప వైసీపీ నాయకులు చెపుతున్నట్లు జన రంజిక పాలన జరగడం లేదని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వంపై విమర్శ చేస్తే అక్రమ కేసులు అరెస్టులతో ఇబ్బందులు పెట్టడం తగదని ఆయన హితవు పలికారు. బద్వేల్ కు వరప్రసాది ని అయిన బ్రహ్మసాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు నీటి సరఫరా అందించడం లేదని అస్తవ్యస్తంగా ఎక్కడిపనులు అక్కడ ఆగిపోయి ఉన్నాయని ఆరోపించారు. వైసీపీ నాయకులు ప్రభుత్వం అండతో పేదల ఆస్తులైన భూములు స్థలాలు పై తమ ఆధిపత్యాలను చలాయిస్తున్నారని ఇదే కొనసాగితే ఎర్రజెండా తగిన బుద్ధి చెబుతుందని. వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య. ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. శివారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలు ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్. బషీర్ణుష. విజయలక్ష్మి. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీపీ కోఆర్డినేటర్ది కిడ్నాప్ కాదు.. అరెస్టు చేసాం

**పిడుగురాళ్ల సీఐ**

**పిడుగురాళ్ల**

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ కొప్పుల నాగేశ్వరరావు ను అరెస్టు చేసామని పోలీసులు నిర్ధారించారు. గురువారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో దాచేపల్లిలో ఆయన నివాసముంటున్న అపార్ట్మెంట్ నుంచి పోలీసులు తీసుకెళ్లారు. ఘటన తెల్లవారుజామున జరగడంతో నాగేశ్వరరావు కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆయన్ను కిడ్నాప్ చేశారనే అనుమానం వ్యక్తం చేశారు.
పిడుగురాళ్ల సీఐ పీవీ అంజేయులు మాట్లాడుతూ నాగేశ్వరరావును కిడ్నాప్ చేశారంటూ వచ్చిన వార్తలను ఖండించారు. పిడుగురాళ్లలో 2021, 2022లో అనుమతి లేకుండా తెదేపా నిర్వహించిన ర్యాలీ, ధర్నా కార్యక్రమాలకు సంబంధించి ఆ పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేశామని.. దానిలో భాగంగానే నాగేశ్వరరావును దాచేపల్లిలోని ఆయన ఇంట్లో అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

# కరెంట్ కోతలపై కోమటిరెడ్డి మండిపాటు

**హైదరాబాద్**

కరెంట్ కోతల అంశం ప్రభుత్వంపై ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. కోమటిరెడ్డి మాట్లాడుతూ పర్యటనల్లో కేసీఆర్ 2,3 గంటలు కరెంట్ ఇచ్చే ప్రభుత్వం కావాలా...24 గంటలు కరెంట్ కావాలా అని ప్రజలకు చెబుతున్నారు. రాష్ట్రంలో లో ఎక్కడ కూడా 12, 13 గంటల కంటే ఎక్కువ కరెంట్ ఇవ్వడం లేదు కేసీఆర్ సర్కార్. రానున్న రోజుల్లో ఇందులో కూడా కోత ఉండనుంది. రైతులకు కరెంట్ కోతతో ఇబ్బంది తప్పేలా లేదు. ఇప్పటికీ నాకు కరెంట్ కోతపై నల్గొండ మండలం నుంచి పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నల్గొండ మండలం అప్పాజీ పేటలో వారం నుంచి కనీసం 6గంటలు కూడా కరెంట్ రావడం లేదు. పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 24 గంటలు ఇచ్చేంతా కరెంట్ మీద దగ్గర లేకపోతే చెప్పండి సీఎం కేసీఆర్. మీ దగ్గర లేకపోయిన పక్కా రాష్ట్రాల నుంచి అయినా కొని ప్రజలకు 24 గంటల కరెంట్ ఇవ్వండి. ప్రభుత్వం మాటల నమ్మి రైతులు నాట్లు వేసుకున్నారు. - మీరిచ్చిన రైతు బంధు డబ్బులు రైతు తెచ్చిన పెట్టుబడికి వడ్డీ కట్టేందుకు కూడా సరిపోవడం లేదు. కనీసం కరెంట్ అయిన పూర్తి స్థాయిలో ఇచ్చి రైతు నష్టపోకుండా చూడాలని కేసీఆర్ ను కోరుతున్నాను. మూడు నెలల తర్వాత వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. కనీసం ఈ నెల రోజులు అయిన 24 గంటల కరెంట్ ఇవ్వండి కేసీఆర్ అని అన్నారు.

# 4న హలో.. “బుగ్గారం” - ఛలో... “కలెక్టరేట్”

**జి.పి. నిధుల దుర్వినియోగం పై నిరసన**

**ఉన్నతాధికారుల నిర్లక్ష్యం పట్ల “అర్ధనగ్న ప్రదర్శన”**

**మద్దతుకై ప్రతి పక్షాలకు, ప్రజా సంఘాలకు పిలుపు**

**జగిత్యాల**




బుగ్గారంగ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం పట్ల జగిత్యాల జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 4న “హలో... బుగ్గారం - ఛలో కలెక్టరేట్” కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం “అర్ధనగ్న ప్రదర్శన” నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బుగ్గారం గ్రామ, మండల, ధర్మపురి నియోజకవర్గ, జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రతి పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ “ఛలో కలెక్టరేట్” కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చుక్క గంగారెడ్డి కోరారు.గత మూడున్నర ఏండ్లుగా కొనసాగుతున్న ఈ న్యాయ పోరాటాన్ని జిల్లా ఉన్నతాధికారులు రాజకీయ ప్రలోభాలకు లొంగి నీరుగార్చుతున్నారని ఆయన విమర్శించారు. బుగ్గారం జి.పి.లో కోటికి పైగా నిధుల దుర్వినియోగం జరిగిందని ఆయన ఆరోపించారు. అధికారులు నిర్వహించిన గత మూడు నామ మాత్రపు విచారణలలో సుమారు యాబై లక్షలకు పైగా ఆధారాలు దొరికినా... అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. బాధ్యుల నుండి లక్షలాది రూపాయలు రికవరీ చేసిన అధికారులే... చట్టపరమైన చర్యలు మరిచిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే జగిత్యాల జిల్లాలో కేవలం రూ.5,000 లకే సస్పెండ్ చేసిన అధికారులు లక్షలు, కోట్లు మింగిన వారిపై చట్టపరమైన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ఆయన జిల్లా ఉన్నతాధికారులను ప్రశ్నించారు. బుగ్గారం జి.పి.లో దుర్వినియోగం అయిన ప్రతీ పైసా రికవరీ అయి, బాధ్యులందరిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టే దాకా ఈ ధర్మబద్ధమైన, చట్టబద్ధమైన న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని చుక్క గంగారెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# కారు పల్టీ..ఒకరు మృతి..ముగ్గురికి స్వల్ప గాయాలు

**నెల్లూరు**



నెల్లూరు జిల్లా కలిగిరి మండలం నాగిరెడ్డిపాళెం సమీపంలో జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం జరిగింది. స్పీడ్ గా వెళుతూ కారు వెనక వైపు రెండు చక్రాలు ఊడి రోడ్డు పై పడి ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో చిన్న మాలకొండయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. వీరంతా హైదరాబాద్ నుండి స్వగ్రామం చౌటపల్లి కి వస్తుండగా దుర్ఘటన జరిగింది. పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

# కొనసాగుతున్న దస్తావేజు లేఖర్ల నిరసన

**ఏలూరు**



జిల్లాలో రెండవరోజు దస్తావేజుల లేఖర్ల పెన్ డౌన్ నిరసన కార్యక్రమం కొనసాగింది. రెండురోజులుగా ఏలూరు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తం గా రిజిస్ట్రేషన్ ల ప్రక్రియ ముందుకు కొనసాగలేదు. దాంతో ఆస్తుల అమ్మకం దారులు, కొనుగోలు దారులు అయోమయంలో వున్నారు. ఇంటర్నెట్ సిగ్నల్స్ అందక కంప్యూటర్ లలో స్క్రీన్ పై కొత్త యాప్ చక్కర్లు కొడుతున్నదని సమాచారం. లేఖర్ల పెన్ డౌన్ వల్ల రిజిస్ట్రార్ కార్యాలయాలు బోసిపోయాయి. రిజిస్ట్రేషన్ లు ఆగిపోయాయి.

# మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమెరికా పర్యటన 3వ రోజు

**వాషింగ్టన్ డీసీ**



పరిశోధన రంగంలో యూఎస్డీయే (యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ అగ్రికల్చర్) సహకారం ఆశిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మ్ ఎకనామిక్స్, సీడ్ టెక్నాలజీ, పోస్ట్ హార్వెస్ట్ మ్యానేజ్మెంట్, మార్కెటింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, న్యుయర్ ప్లాంటింగ్ టెక్ తదితర రంగాల్లో కలిసి పనిచేసే అవకాశాల గురించి మూడో రోజు పర్యటనలో జూఆం ప్రతినిధులతో మంత్రి బృందం చర్చలు జరిపింది.
మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నదే మా ఆకాంక్ష. భావితరాలు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చూసుకునే బాధ్యత మనపై ఉన్నదని అన్నారు.
ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తొమ్మిదేళ్లలో తెలంగాణ వ్యవసాయం గణనీయమైన పురోగతి సాధించింది. ఉపాధి కల్పనలో వ్యవసాయ, దాని అనుబంధరంగాల పాత్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలుసు .. అందుకే వ్యవసాయ అనుకూల విధానాలకు పెద్దపీట వేసి రైతులను ప్రోత్సహిస్తున్నారు. సమైక్య పాలనలో సంక్షోభంలో ఉన్న వ్యవసాయం తెలంగాణ రాష్ట్రంలో సంబరంగా మారింది. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతు బంధు పథకం ప్రారంభించి రైతులకు పంట పెట్టుబడి అందిస్తున్నారు .. రైతుభీమాతో వ్యవసాయ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలు పూడిక తీసి చెరువులకు మళ్ళీ జలకళ సంతరించుకునేలా చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం, పాలామూరు రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సాగునీటి గోస తీర్చారని అన్నారు. వ్యవసాయ రంగానికి ఉచితంగా 24 గంటల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నారు.. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నది. ఇప్పుడు తెలంగాణలో నీళ్ళు, కరెంట్ పుష్కలంగా ఉండటం, సాగు విస్తీర్ణం పెరగడం, ఉపాధి అవకాశాలు లభిస్తుండడంతో వలసలు ఆగిపోయాయి.. వలస వెళ్ళినవారు తిరిగి గ్రామాలకు వాపస్ వస్తున్నారు. వరిధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం పంజాబ్ని దాటిపోయింది. భారతదేశంలో ఉన్న వాతావరణ పరిస్థితులు ఏడాది పొడవునా అన్ని కాలాల్లోనూ పంటలు పండించడానికి అనువుగా ఉంటుంది. భారతదేశంలో వనరులతో మన దేశంలో ఉన్న 140 కోట్ల జనాభాకు ఆహారాన్ని అందించగలం .. అలాగే విదేశాలకు కూడా ఎగుమతి చేయగలగాలి. నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని మనం భావి పౌరులకు అందించాలని అన్నారు.

# యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపిన తెలుగుదేశం నాయకులు

**పాదయాత్రలో రోజురోజుకు పెరుగుతున్న ప్రజల ఆధారణ**

**మంత్రాలయం తెదేపా బీసీ సోదరులు**

**కౌతాళం**




తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర నేటితో 200రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గురువారం మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు శ్రీ చూడి ఉలిగయ్య ముత్తురెడ్డి మరియు రామిరెడ్డి అధ్యక్షతన కౌతాళం నందు కృష్ణదూత మఠం నుండి శ్రీ ఖాదర్ లింగ దర్గా వరకు పాదయాత్రగా వచ్చి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతు నేటితో రోజుకు సగటున 13.5 కిలోమీటర్ నడుస్తూ 200రోజులతో కొనసాగుతూ 77 నియోజక వర్గాలు 185 మండలాలు ప్రజల మధ్యన నడుస్తూ ఆయన నాయకుడి స్థాయి నుంచి ప్రజల మనస్సును దోచుకుంటూ,తనదైన నమ్మక నేతగా, అటు అధికార పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తీసుకెళ్తూ, అధికార పార్టీ నేతలకు కలవరం కల్గిస్తు ముందుకు సాగుతున్న యువ నేతకు భగవంతుడు మంచి ఆరోగ్య ఆయుష్షు ప్రసాదించాలని ప్రత్యేక ఫతేహాలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేస్తూ సంఘిబావం తెలిపారు..ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు నీలకంఠ రెడ్డి, నరసింహా మూర్తి స్వామి, సిద్ధప్ప ధని, రామలింగ, సొట్టయ్య, నర్సిరెడ్డి, మౌలా, మారెప్ప అన్న,చంద్రన్న, రంగస్వామి, భుసన్ గౌడ్, రామనగౌడ్, ఈరన్న, లక్కె గోవిందు, ముకన్న, రమేష్, సతీష్ నాయుడు, సురేష్ నాయుడు మరియు మండల గ్రామ నాయకులు,కార్యకర్తలు, తెలుగు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రైతుల పంటలను ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయండి**

**జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**

**నంద్యాల**






వెలుగోడు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రంలో పెండింగ్లో ఉన్న పనులు వారం రోజుల్లో పూర్తిచేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీఎంఎస్ఐడిసి ఈఈని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. గురువారం వెలుగోడు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేస్తూ డాక్టర్లు ఎఫ్అర్ఎస్ అటెండెన్స్ వేస్తున్నారా, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా, లక్ష్యం మేరకు ప్రసవాలు జరుపుతున్నారా, పేషెంట్లకు యాంటీబయోటిక్ ఇస్తున్నారా తదితర విషయాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటినీ అనుసంధానం చేసుకొని పేషంట్లను బయటికి పంపకుండా సి హెచ్ సి సెంటర్ లోనే మెరుగైన వైద్య సర్వీసులు అందించాలన్నారు. పేషంట్లను జిల్లా ఆస్పత్రులకు పంపకుండా అక్కడే అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు వైద్యచికిత్సలు కూడా అందించాలన్నారు. ఈసీజీ, అల్ట్రాసౌండ్ తదితర పరీక్షలన్నింటిని ల్యాబ్ లలో తప్పనిసరిగా చేపట్టాలన్నారు. ఎన్ఐసీయూ హోమియోపతి యూనిట్ ను కూడా కలెక్టర్ తనిఖీ చేస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేస్తూ రసాయనిక ఎరువుల స్టాక్ వివరాలు, ఈ క్రాఫ్ బుకింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సాగునీటి కాలువల కింద ఉన్న రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ సూచించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తరచూ తనిఖీలు చేయాలన్నారు. వెలుగోడు మండల తాసిల్దారు ఎంపీడీవో కలెక్టర్ వెంట ఉన్నారు

# సత్య భామగా మిస్ ఇండియా మానస వారణాసి పరిచయం



'హీరో' చిత్రంతో గ్రాండ్ గా డెబ్యూ చేసిన సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన రెండవ సినిమా 'గుణ 369' ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు. ఛంబష్ట్రనీనిఎఉజీశ్రీశ్రీజీ2 చిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు. లలితాంబిక ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నంబర్ 1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కె సాగర్ సహ నిర్మాత కాగా నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో అశోక్ గల్లా కు జోడిగా మిస్ ఇండియా 2020 మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ఈరోజు ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమెను సత్య భామగా పరిచయం చేశారు. ట్రెడిషినల్ గెటప్‌లో హాఫ్ శారీలో ఆమె అందంగా కనిపిస్తుంది. ప్లజెంట్ స్మైల్ ఆమె పాత్రకు మరింత ఎలిగెన్స్ ని జోడిస్తుంది. అశోక్ గల్లా పుట్టినరోజు సందర్భంగా అతని పాత్రను పరిచయం చేస్తూ గతంలో మేకర్స్ ఒక గ్లింప్స్ విడుదల చేశారు. గ్లింప్స్ అశోక్ గల్లాని యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో ప్రజంట్ చేసింది. ఈ చిత్రంలో అశోక్ గల్లా రగ్గడ్, మాస్ లుక్‌లో కనిపిస్తారు. ఈ సినిమాకు టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ఇటివలే ధమాకా చిత్రానికి బ్లాక్ బస్టర్ మ్యూజిక్ అందించిన కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్, తమ్మిరాజు ఎడిటర్. బుర్రా సాయిమాధవ్ డైలాగ్స్ అందిస్తున్నారు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు తర్వలో తెలియజేస్తారు.

# ఆకట్టుకుంటోన్న జవాన్' ట్రైలర్



ఎట్టకేలకు ఎన్నో రోజులుగా అభిమానులు, ప్రేక్షకులు ఎదురు చూసిన సమయం రానే వచ్చింది. వారి నిరీక్షణకు తెర పడింది. గురువారం షారూఖ్ ఖాన్ హీరోగా నటించిన భారీ బడ్జెట్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'జవాన్' ట్రైలర్ విడుదలైంది. బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూఖ్ నటించిన చిత్రం 'జవాన్'. అట్లీ దర్శకుడు. నయనతార ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా మెప్పించనున్నారు. ఈరోజు నయనతార ఇన్ స్టాగ్రామ్ లోకి అడుగు పెట్టారు. ఇది ఆమె అభిమానులకు ఎంతో ఆనందకరమైన విషయం. అయితే ఆమె ముందుగా అందులో 'జవాన్' ట్రైలర్ ను పోస్ట్ చేయటం అందరినీ రెట్టింపు సంతోషాన్నిచ్చింది. శుక్రవారం నుంచి ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 7న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.

రీసెంట్ టైమ్ లో 'జవాన్ ప్రివ్యూ' పేరుతో విడుదల చేసిన గ్లింప్స్ కు అమేజింగ్ రెస్పాన్స్ రావటంతో పాటు అందరికీ ఇదొక సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అనుభూతినిస్తుందని ఫిక్స్ అయ్యారు. సినిమా ఎప్పుడెప్పుడొస్తుందా అని ఎదురు చూడసాగారు. సినిమాలోని సాంగ్స్, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్సులు,షారూఖ్ ఖాన్ మాగ్నటిక్ పెర్ఫామెన్స్ అన్నీ సినిమాపై అంచనాలను పెంచుతూ వచ్చాయి. ఈ క్రమంలో విడుదలైన జవాన్ ట్రైలర్ చూసిన అభిమానులు ఊగ్రుతలూగుతున్నారు. అభిమానుల ఎక్స్ పెక్టేషన్స్ ను ఆకాశానికి చేర్చి నెట్టింట తెగ వైరల్ అవుతోందీ ట్రైలర్.

గూజ్ బమ్స్ తెప్పించే యాక్షన్, అడ్వెంచర్, థ్రిల్లింగ్ మూమెంట్స్ తో 'జవాన్' ట్రైలర్ ఫ్యాన్స్, ప్రేక్షకులను మరో లోకంలోకి తీసుకెళ్లింది. మరో వారంలోనే సినిమా ఆడియెన్స్ ముందుకు రానుంది. దీంతో కౌంట్ డౌన్ మొదలైంది. ట్రైలర్ ను గమనిస్తే అందులోని విజువల్స్ వావ్ అనిపించేలా ఉన్నాయి. కచ్చితంగా ఈ సినిమా సిల్వర్ స్క్రీన్ పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తుందనిపిస్తోంది. సెప్టెంబర్ 7న వస్తోన్న జవాన్ సినిమా ఎవరూ ఉహించని రేంజ్ లో భారీగా ప్రేక్షకులు ముందుకు రానుంది. మరచిపోలేని థియేట్రిక్ ఎక్స్ పీరియెన్స్ ని అందించనుంది.

షారూఖ్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న 'జవాన్' చిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీ ఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాత. సెప్టెంబర్ 7న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ అవుతుంది.

# 'కెప్టెన్ మిల్లర్' లో ప్రియాంకా అరుళ్ మోహన్ పోర్షన్ షూటింగ్ పూర్తి



నేషనల్ అవార్డ్ విన్నర్, సూపర్ స్టార్ ధనుష్ హై-బడ్జెట్ పీరియడ్ ఫిల్మ్ 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ధనుష్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. 2023లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పీరియాడికల్ ఫిల్మ్ 1930-40ల నేపథ్యంలో తెరకెక్కుతోంది. ధనుష్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఈ సినిమా టీజర్ నేషనల్ వైడ్ ట్రెండ్ అయ్యింది. ఈ పీరియడ్ ఫిల్మ్ లో ప్రియాంకా అరుళ్ మోహన్ కథానాయిగా నటిస్తోంది. తాజాగా ఆమె పోర్షన్ కి సంబధించిన షూటింగ్ పూర్తి చేశారు మేకర్స్. ఈ సందర్భంగా విడుదల చేసిన వర్కింగ్ పోస్టర్ లో దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ కు పాయింట్ బ్లాంక్ లో గన్ గురి పెటినట్లు కనిపించింది. ఈ చిత్రాన్ని టి.జి. త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంధిల్ త్యాగరాజన్ ,అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి. శరవణన్, సాయి సిద్ధార్థ్ సహా నిర్మాతలు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి, సిద్ధార్థ నుని డీవోపీ గా పని చేస్తున్నారు. బాహుబలి ఫ్రాంచైజీ, ఖీఖీఖీ, పుష్ప వంటి చిత్రాలకు పనిచేసిన మధన్ కార్కీ ఈ చిత్రం తమిళ వెర్షన్‌కు డైలాగ్స్ రాశారు. నాగూరన్ ఎడిటర్. 'కెప్టెన్ మిల్లర్' డిసెంబర్ 15, 2023న తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# ఘున్ను భాయ్' ఫస్ట్ లుక్ విడుదల- మార్చి 8, 2024న థియేట్రికల్ రిలీజ్



అద్భుతమైన ప్రాజెక్ట్‌లని నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అభిషేక్ పిక్చర్స్ అభిషేక్ నామా, వెరీ ట్యాలెంటెడ్ ఆదిత్య గంగసానిని హీరోగా పరిచయం చేస్తూ కొత్త చిత్రాన్ని అనౌన్స్ చేశారు. ప్రణయ్ మైకల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుంది. దేవాన్ష్ నామా సమర్పిస్తున్న ఈ చిత్రానికి 'ఘున్ను భాయ్' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు మేకర్స్ ఈ రోజు సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ మాస్ అవతార్‌లో ఆదిత్య గంగసానిని ప్రజెంట్ చేస్తోంది. ఆదిత్య డ్రమ్స్ కొడుతూ కనిపించి ఫుల్ ఎనర్జీతో వున్నారు. 'ఇస్మార్ట్ కా బాప్' అనేది సినిమా ట్యాగ్‌లైన్. ఫస్ట్ లుక్ పోస్టర్ కలర్ ఫుల్ గా ఆకట్టుకొని మంచి ఇంప్రెషన్ కలిగించింది.

ఈ చిత్రానికి యంగ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. అభే సంగీతం అందించగా, గోకుల్ భారతి కెమెరామెన్ గా పని చేస్తున్నారు. ఎడిటర్‌గా అమర్‌రెడ్డి కుడుముల, ప్రొడక్షన్ డిజైనర్‌గా గాంధీ నడికుడికార్ పని చేస్తున్నారు.మ మోహిత్ రౌలియాని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కాగా, వాసు పోతిని సీఈఓ.8 మార్చి 2024న ఈ సినిమా విడుదల కానుంది.

తారాగణం: ఆదిత్య గంగసాని

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950